



**ప్రత్యేక ఓటరు జాబితా సవరణపై సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ సమీక్ష**

PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd

**దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా సాకారమయ్యే వరకు పోరాటం ఆగదు**




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 03 సంచిక - 213 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- బుధవారం 29 జులై 2026

### ప్రశ్నపత్రాల లీకేజీలకు కారకులను

# కఠినంగా శిక్షించాలి

- అప్పట్లో గ్లోబరీనాపై చర్యలు తీసుకోకపోవడంతో సమస్య
- గ్లోబరీనా అక్రమాలు సీబీఎస్ఈకీ విస్తరించాయి
- కేసీఆర్ పెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.8 వేల కోట్లు
- ఇకనుంచి సకాలంలో ఫీజుల చెల్లింపునకు చర్యలు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి



**న్యూఢిల్లీ,జూలై 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రశ్నపత్రాల లీకేజీలకు కారణమైన వాళ్లను కఠినంగా శిక్షించాలని ముఖ్యమంత్రి .రేవంత్ రెడ్డి అన్నారు. పరీక్షలను ఆన్‌లైన్‌లో నిర్వహించినప్పుడు పెద్దగా సమస్యలు లేవని, ఆఫ్‌లైన్‌లో నిర్వహించినప్పుడే సమస్యలు వస్తున్నాయన్నారు. కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కలిసిన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి విలేకరులతో మాట్లాడారు. అనుమతి లేకుండానే దేశంలో కోచింగ్ కేంద్రాలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయని, అవి ప్రశ్నాపత్రాలు లీక్ అవ్వడానికి వేదికలుగా మారుతు న్నాయని సీఎం విమర్శించారు. ఈ విషయంలోజాతీయస్థాయిలో ఒక విధానాన్ని రూపొందించాల్సిన అవసరమున్నదని సీఎం అభిప్రాయపడ్డారు. యూనివర్సిటీల మీద ఆధిపత్యం చెలాయించాలనే ప్రయత్నాన్ని కేంద్రం మానుకోవాలని సీఎం సూచించారు. విద్యను వీలైనంతవరకు రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోనే ఉంచితే తప్పిదాలకు అవకాశం తక్కువగా ఉంటుందని, ఈ అంశంపై పార్లమెంట్ చర్చ జరగాల్సి ఉందన్నారు. సభలో చర్చ జరిగితే రాహుల్ గాంధీ అన్ని అంశాలపై మాట్లాడతారని సీఎం తెలిపారు. ప్రశ్నాపత్రాలలీకేజీల నివారణకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం చేసే చట్టాన్ని మిగతా2లో...




## హామీల అమలులో కమిటీలదే కీలక పాత్ర

- హామీలు అమలయ్యేలా చూడాల్సిన బాధ్యత వారితే
- హామీల అమలు కమిటీల సమావేశంలో స్పీకర్ ప్రసాద్ కుమార్

## భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా కలెక్టర్లతో సి.ఎస్ టెలీ కాన్ఫరెన్స్






### నిరసనకారులపై

# చర్యలు వద్దు

- మైనర్లు, నేరచరిత లేని వారిని వదిలేయండి
- విద్యార్థులపై ఎలాంటి కఠిన చర్యలు తీసుకోవద్దని ఆదేశం

**న్యూఢిల్లీ,జూలై 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరీక్ష పేపర్ లీకేజీలపై దేశవ్యాప్తంగా జరిగిన నిరసనల్లో అరెస్టయిన విద్యార్థుల విషయంలో సుప్రీంకోర్టు మంగళవారం కీలక ఆదేశాలు జారీ చేసింది. 18 ఏళ్లలోపు మైనర్లు, అలాగే ఎలాంటి నేరచరిత్ర లేని విద్యార్థులను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. కాక్రోచ్ జనతా పార్టీ నేతృత్వంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ సహా పలు రాష్ట్రాల్లో జరిగిన ఆందోళనల్లో పాల్గొన్న విద్యార్థులపై నమోదైన ఎఫ్ఐఆర్‌లకు సంబంధించి, వారిపై ఎలాంటి కఠిన చర్యలు తీసుకోవద్దని అత్యున్నత న్యాయస్థానం తన తాత్కాలిక ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది నీట్ పరీక్ష పేపర్ లీక్ అంశంపై దేశవ్యాప్తంగా సాగిన నిరసనల సమయంలో, విద్యార్థులపై పోలీసులు జరిపిన లాఠీఛార్జ్, దౌర్జన్యాలపై సుప్రీంకోర్టు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ ఘటనలకు మిగతా2లో...



## రైతుకు సాంకేతికత చేరవేయడమే లక్ష్యం

- వందఎపిసోడ్లు పూర్తి చేసుకున్న రైతునేస్తం
- వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

**హైదరాబాద్,జూలై 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** రైతు చెంతకు నూతన సాంకేతికతే 'రైతునేస్తం' లక్ష్యమని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మిగతా2లో...

# పరీక్షల సంస్కరణల బిల్లుకు మద్దతు ఇస్తాం

- గతంలో జరిగిన తప్పులపై వివరణ ఇవ్వాల్సిందే
- మహిళా బిల్లుతో డీలిమిటేషన్ చేర్చి గందరగోళం చేస్తున్నారు
- అధికారంలోకి రాగానే హైడ్రాను బంగాళాఖాతంలో వేస్తాం
- మీడియా సమావేశంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

**న్యూఢిల్లీ,జూలై 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** మంచి ఉద్దేశంతో పరీక్షల సంస్కరణల బిల్లు తీసుకొస్తే బీఆర్ఎస్ మద్దతు ఇచ్చి స్వాగతిస్తుందని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ స్పష్టం చేశారు. మంగళవారం న్యూఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కొత్త బిల్లులు తీసుకు రావడానికి ముందు గత తప్పుల నుంచి ఏమి నేర్చుకుందో ప్రజలకు చెప్పాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఎన్డీయే ప్రభుత్వ హయాంలో ఐదుసార్లు పేపర్ లీక్‌లు జరిగాయని.. అందులో ధర్మేంద్ర ప్రధాన్ విద్యాశాఖ మంత్రిగా మూడుసార్లు జరిగాయని మిగతా2లో...



# లీక్ నిందితుల్ని శిక్షించాలి

● కోచింగ్ సెంటర్లపై దేశవ్యాప్త విధానం ఉండాలి ● యూనివర్సిటీలపై కేంద్రం ఆధిపత్యం వద్దు ● 'విద్య' రాష్ట్రాల పరిధిలోనే ఉండాలి ● కేంద్రం దాన్ని గుంజుకునే ప్రయత్నాలు మానాలి ● అధికారుల నియామకం రాష్ట్ర ప్రభుత్వ విచక్షణాధికారం ● ఢిల్లీలో మీడియాతో సీఎం ఏ రేవంత్ రెడ్డి ● 11.56 లక్షల ఇండ్లు ఇవ్వండి ● వీబీ గ్రామ్‌జీలో పది కొత్త పనులు చేర్చండి : కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌తో భేటీలో సీఎం విజ్ఞప్తి



**హైదరాబాద్,జూలై 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రశ్న పత్రాల లీకేజీలకు కారణమైనవాళ్లను కఠినంగా శిక్షించాలని ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. పరీక్షలను ఆన్‌లైన్‌లో నిర్వహి ంచినప్పుడు పెద్దగా సమస్యలు లేవని, ఆఫ్‌లైన్ లోనే సమస్యలు వస్తున్నాయని అభిప్రాయ పడ్డారు. మంగళవారం ఢిల్లీలో కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కలిసిన అనంతరం అక్కడే ఆయన విలేకరులతో మాట్లాడారు. అనుమతి లేకుండానే దేశంలో కోచింగ్ కేంద్రాలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నా యని, అవి ప్రశ్నాపత్రాలు లీక్ అవ్వడానికి వేదికలుగా మారుతున్నాయని చెప్పారు. దీనిపై జాతీయ స్థాయిలో ఒక విధానాన్ని

మిగతా2లో...

### భవిష్యత్‌లో పేపర్ లీకులకు

# అడ్డుకట్ట

**యాంటీ పేపర్ లీక్ బిల్లుపై మంత్రి జితేంద్ర సింగ్**

**లీకులలకు పాల్పడితే పదేళ్ల జైలు..పది కోట్ల జరిమానా**

**గతంలో లీకులు జరిగినా చర్యలు తీసుకోని ప్రభుత్వాలు**

**లోక్‌సభలో బిల్లుపై చర్చలో కేంద్రమంత్రి జితేంద్ర సింగ్**






### భూ వివాదాల్లేని తెలంగాణ నిర్మాణంలో

## రీ-సర్వే కీలక ఘట్టం

- ప్రజలకు పూర్తి అవగాహన కల్పిస్తూ గ్రామసభలు నిర్వహించాలి
- రీసర్వేకు కలెక్టర్లు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి
- నిర్దేశించిన గడువులోగా రీసర్వే పూర్తి చేయాలి
- అధికారులకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశం

**హైదరాబాద్,జూలై 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూముల రీ-సర్వే కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యతతో అమలు చేసి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార / పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు ప్రతి భూమికి స్పష్టమైన హద్దులు, ప్రతి సర్వే నంబర్‌కు భూదార్ మిగతా2లో...

# ప్రశ్నపత్రాల లీకేజీలకు కారకులను కఠినంగా శిక్షించాలి

(మొదటి పేజీ తరువాయి)

చూసి తర్వాత రాష్ట్రంలో ఏం చేయాలనేదిచూస్తామని సీఎం ఒక ప్రశ్నకుబదులిచ్చారు. యూపీఎస్సీ విధానంలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేసి నియామకాలు చేపట్టడంతోనే తాము పారదర్శకంగా పరీక్షలను నిర్వహించామని సీఎం తెలిపారు. విద్యార్థులకు నష్టం వాటిల్లకుండా, వారికి నమ్మకం, విశ్వాసం కలిగించేలా పారదర్శకంగా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు సీఎం చెప్పారు. గ్లోబరీనావటి సంస్థలు నాడు అక్రమాలకు పాల్పడినా గత ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడంతో వాళ్లు సీబీఎస్‌ఈ పరీక్షలవరకు విస్తరించి, వాటిని గందరగోళంచేశారని సీఎం విమర్శించారు. ఇలాంటి సంస్థల పట్ల కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని సీఎం తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, ఉపాధి పనుల విషయంలో సమస్యలను కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ దృష్టికి తీసుకెళ్లామని, వాటి పరిష్కారానికి కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణలోపరిస్థితుల పరిశీలనకు క్షేత్రస్థాయి పర్యటనకు రావాలని కేంద్ర మంత్రిని ఆహ్వానించినట్లు సీఎం తెలిపారు. ఫీజురీయింబర్స్‌మెంట్ కు సంబంధించి కేసీఆర్ ప్రభుత్వం రూ.8వేల కోట్లను బకాయిలను పెట్టి పోయిందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఎలాంటి వసతులు లేకుండా, దొంగ లెక్కలు చూపించి ఫీజు రీయింబర్స్‌మెంట్‌కొట్టేయాలనుకునే సంస్థలమీద విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విచారణ సాగుతోందని సీఎం తెలిపారు. సక్రమంగా ఉన్న వాళ్లకు బకాయిలుచెల్లిస్తామని ఓ ప్రశ్నకు సీఎం బదులిచ్చారు. కేసీఆర్ పెట్టిన బకాయిలే తమకు భారంగా మారాయన్నారు. తాము ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వడం లేదన్నట్లుగా, మా ప్రభుత్వం కారణమన్నట్లుగా బీఆర్ఎస్ భ్రమలు కల్పించే ప్రయత్నం చేస్తోందని, దానికి బీజేపీవంతపాడుతోందని సీఎం మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్‌లో ఫీజు బకాయిలపై బీజేపీ ఎంపీ ఆర్.కృష్ణయ్య ఎందుకు మాట్లాడడం లేదని సీఎం ప్రశ్నించారు. కూటమిప్రభుత్వం ఉన్న ఏపీలో 100 శాతం ఫీజు రీయింబర్స్‌మెంట్ చేయించిన తర్వాత తెలంగాణలో డిమాండ్ చేస్తే బాగుంటుందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, రామచందర్‌రావు, ఆర్.కృష్ణయ్యలకు సూచిస్తున్ ట్లు సీఎం తెలిపారు. గత ప్రభుత్వం బకాయిలే తమకు భారంగా మారాయని, అయినా అన్ని సమస్యలు పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నామని సీఎం అన్నారు. భవిష్యత్తులో ఏ సంవత్సరానికి సంబంధించిన ఫీజుల మొత్తం అదే సంవత్సరంలో పూర్తిగా చెల్లిస్తామని, అడ్వాన్స్‌డ్‌గా బ్యాంక్ ఖాతాల్లో వేస్తామని సీఎం తెలిపారు. రాష్ట్రంలో ప్రతి సంవత్సరం రూ.2,200 నుంచి రూ.2,400 కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్‌కుఅవసరమవుతాయని సీఎం అన్నారు. క్రమంతప్పకుండా వాటిని చెల్లించేందుకు తమప్రభుత్వం ప్రణాళికలు రచించుకుందని, భవిష్యత్తులో ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్య రాష్ట్రంలో ఉండదని సీఎం స్పష్టం చేశారు.

# హామీల అమలులో కమిటీలదే కీలక పాత్ర

**హైదరాబాద్,జూలై 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రభుత్వ హామీల అమలు కమిటీల పాత్ర చాలా గొప్పదని శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శాసనసభ సమావేశాల సందర్భంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసే విదంగా చూడాల్సిన బాధ్యత హామీల కమిటీదని అన్నారు.

ఆవిధంగా పనిచేయా లని సూచిస్తున్నాను. నియామాల కమిటీ శాసనసభ సక్రమమైన, సమర్థవంతమైన ,ప్రజాస్వామ్య బద్ధమైన నిర్వాహణలో అత్యంత కీలకమైన పాత్రను పోషిస్తుం దన్నారు. శాసనసభ భవనంలోని స్పీకర్ ఛాంబర్ లో మంగళవారం శాసనసభ ప్రభుత్వ హామీల అమలు కమిటీ , శాసనసభ యొక్క నియమాల కమిటీ , శాసనసభ యొక్క నైతిక విలువల కమిటీల ప్రారంభ సమావేశం జరిగింది.

శాసన సభాపతిగడ్డం ప్రసాద్ కుమార్ , శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, శాసనసభ హామీల అమలు కమిటీ చైర్మన్ పటోళ్ల సంజీవరెడ్డి, సభ్యులు జె. అనిరుధ్ రెడ్డి, జారే ఆదినారాయణలు హాజరయ్యారు.

రూల్స్ కమిటీ సమావేశానికి కమిటీ సభ్యులు దానం నాగేందర్, తూడి మెఘారెడ్డి, భూక్యా మురళి నాయక్, హాజరయ్యారు.

శాసనసభ నైతిక విలువల కమిటీ చైర్మన్ రేవూరి ప్రకాష్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సభ్యులు జి. మధుసూదన్ రెడ్డి ,కౌన్సిల్ సెక్రటరీ డా. వి నరసింహా చార్యులు, అసెంబ్లీ సెక్రటరీ రేండ్ల తిరుపతి పాల్గొన్నారు.

రాగద్వేషాలకు అతీతంగా, నిష్పక్షపాతంగా కమిటీలు పనిచేయాలి. శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు మాట్లాడుతూ...శాసనసభలో సభ్యులకు మొదటిగా ఇచ్చేది రూల్స్ బుక్, దానికి అనుగుణంగా స్పీకర్ శాసనసభను నడుపుతారని అన్నారు. సభలో నియమాలను పాటించే విదంగా చూడడంతో పాటుగా, సభ హుందాతనాన్ని కాపాడడంలో విలువల కమిటీది కీలక పాత్ర అన్నారు.

# లీక్ నిందితుల్ని శిక్షించాలి

(మొదటి పేజీ తరువాయి)

రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. యూనివర్సిటీల మీద ఆధిపత్యం చెలాయించాలనే ప్రయత్నాన్ని కేంద్ర ప్రభుత్వం మానుకోవాలని హెచ్చరించారు. విద్యను వీలైనంతవరకు రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోనే ఉంచితే తప్పిదాలకు అవకాశం తక్కువగా ఉంటుందనీ, దీనిపై పార్లమెంట్‌లో చర్చ జరగాల్సి ఉందన్నారు. సభలో చర్చ జరిగితే రాహుల్ గాంధీ అన్ని అంశాలపై మాట్లాడతారని తెలిపారు. ప్రశ్నాపత్రాల లీకేజీల నివారణకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం చేసే చట్టాన్ని చూసిన తర్వాత రాష్ట్రంలో ఏం చేయాలో నిర్ణయం తీసుకుంటామన్నారు. యూపీఎస్సీ విధానంలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేసి నియామకాలు చేపట్టడం వల్లే తాము రాష్ట్రంలో పారదర్శకంగా పరీక్షలను నిర్వహించామని వివరించారు. విద్యార్థులకు నష్టం వాటిల్లకుండా, వారికి నమ్మకం, విశ్వాసం కలిగించేలా పారదర్శకంగా పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. గతంలో ఇంటర్ సహా పలు పరీక్షా పేపర్ల లీకేజీలతో సంబంధం ఉన్న గ్లోబరీనా వంటి సంస్థలపై ఆనాటి సీఎం కేసీఆర్ ఎలాంటి చర్యలు తీసుకోలేదనీ, దాని ఫలితంగా ఇప్పుడు ఆ అక్రమాలు సీబీఎస్‌ఈ పరీక్షల వరకు విస్తరించాయని విమర్శించారు. అలాంటి సంస్థల పట్ల కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు.

**క్షేత్రస్థాయి పరిశీలనకు రండి : కేంద్ర మంత్రికి సీఎం ఆహ్వానం**

ఇందిరమ్మ ఇండ్లు, ఉపాధి పనుల విషయంలో సమస్యలను కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ దృష్టికి తీసుకెళ్లామని, వాటి పరిష్కారానికి ఆయన సానుకూలంగా స్పందించారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణలో పరిస్థితుల పరిశీలనకు క్షేత్రస్థాయి పర్యటనకు రావాలని తాను కేంద్ర మంత్రిని ఆహ్వానించానని తెలిపారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ కు సంబంధించి గత కేసీఆర్ ప్రభుత్వం రూ.8వేల కోట్లను బకాయిలను పెట్టి పోయిందని తెలిపారు. ఎలాంటి వసతులు లేకుండా, దొంగ లెక్కలు చూపించి ఫీజు రీయింబర్స్‌మెంట్ కొట్టేయాలనుకునే సంస్థలపై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విచారణ సాగుతోందని తెలిపారు. సక్రమంగా ఉన్నవాళ్లకు బకాయిలు చెల్లిస్తామని ఓ ప్రశ్నకు సీఎం బదులిచ్చారు. కేసీఆర్ పెట్టిన బకాయిలే తమకు భారంగా మారాయన్నారు. తాము ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వడం లేదన్నట్లుగా, తమ ప్రభుత్వం కారణమన్నట్లుగా బీఆర్ఎస్ భ్రమలు కల్పించే ప్రయత్నం చేస్తోందని, దానికి బీజేపీ వంతపాడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ఏపీలో కోరండి**

కూటమి ప్రభుత్వం ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో 100 శాతం ఫీజు రీయింబర్స్‌మెంట్ చేయించిన తర్వాత తెలంగాణలో డిమాండ్ చేస్తే బాగుంటుందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు కే రామచందర్‌రావు, ఆర్.కృష్ణయ్యలకు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. గత ప్రభుత్వ బకాయిలే తమకు భారంగా మారాయని, అయినా అన్ని సమస్యల్ని పరిష్కరించే ప్రయత్నం.

## పరీక్షల సంస్కరణల బిల్లుకు మద్దతు ఇస్తాం

(మొదటి పేజీ తరువాయి)

వివరించారు. ప్రస్తుతం దేశానికి జవాబుదారీతనం, పారదర్శకత , దీర్ఘకాలిక సంస్కరణలు అవసరమని పేర్కొన్నారు. డా. కె. రాధాకృష్ణన్ కమిటీ సిఫార్సుల అమలు ఏమైందో చెప్పాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అలాగే నందన్ నీలేకని కమిటీ ఏర్పాటును స్వాగతిస్తున్నామని చెప్పుకొచ్చారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఇప్పటికే పార్లమెంట్ ఆమోదించింది.. అయితే దానిని డీలిమిటేషన్‌తో ముడిపెట్టి రాజకీయ గందరగోళం సృష్టించారని విమర్శించారు. డీలిమిటేషన్‌పై ఇప్పటివరకు ప్రభుత్వం ప్రత్యేక బిల్లు తీసుకు రాలేదని వివరించారు. అందుకు ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం ఉదాహరణ అని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం-2014 ప్రకారం ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో లోక్‌సభ స్థానాలు పెంచాలని చట్టంలో ఉన్నప్పటికీ, 12 ఏళ్లుగా అవి అమలు కాలేదన్నారు. పార్లమెంట్ ఆమోదించిన చట్టాన్నే అమలు చేయని ప్రభుత్వం.. కొత్త హామీలను ప్రజలు ఎలా నమ్ముతారని సందేహం వ్యక్తం చేశారు. రాజ్యాంగం ప్రకారం ప్రతి జనాభా లెక్కల తర్వాత లోక్‌సభ స్థానాల పునర్విభజన జరగాల్సి ఉంటుందని పేర్కొన్నారు. 1971 జనాభా లెక్కల తర్వాత డీలిమిటేషన్‌ను నిలిపివేసి, ఆ తర్వాత వాజ్‌పేయి ప్రభుత్వం కూడా ఆ గడువును పొడిగించిందని వివరించారు. ఈ కాలంలో దక్షిణ భారత రాష్ట్రాలు కుటుంబ నియంత్రణను సమర్థవంతంగా అమలు చేశాయని.. కానీ ఉత్తర భారతంలోని రాష్ట్రాల్లో జనాభా అధికంగా పెరిగిందని సోదాహరణగా తెలిపారు. డీలిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగకుండా స్పష్టత ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఈసందర్భంగా కేటీఆర్ డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సోదరుడి ఇల్లు ఎఫ్‌టీఎల్‌లో ఉంటది. దాన్ని హైడ్రా ముట్టదు. రాష్ట్ర మంత్రులు వివేక్, శాసనమండలి చైర్మన్ గుత్తు సుఖేందర్ రెడ్డి, రాష్ట్రంలో ఇంకా కీలక నేతలు చాలా మంది బిల్డింగులన్నీ చెరువుల్లో, శిఖాల్లో ఉన్న వాటిని మాత్రం హైడ్రా ముట్టదని కేటీఆర్ అన్నారు. కబ్జాకోరులని ముఖ్యమంత్రి అంటున్నరు. అందరికంటే పెద్ద కబ్జాకోరులే మీ అన్నదమ్ములు కదా.. అందరికంటే ఎక్కువ ఆస్తి దోస్తున్నది.. అందరికంటే ఎక్కువ విధ్వంసం చేస్తున్నది మీ మంత్రులు కదా..? కోటి ఎకరాలు నిషేధిత జాబితాలో పెట్టింది నీ మంత్రులు కాదా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వం దిగిపోయిన నాడు రాష్ట్రంలో నిషేధిత భూముల ఎంతంటే మొత్తం 16 లక్షల ఎకరాలు.. ఇవాళ అది కోటి ఎకరాలకు చేరుకుంది. ఏ కారణం చేత కోటి ఎకరాలు పెడుతున్నరు. 30 శాతం కమిషన్ తీసుకోవడం లేదా..? మీ మంత్రులు.. అని ప్రశ్నించారు.

## భవిష్యత్‌లో పేపర్ లీకులకు అడ్డుకట్ట

**న్యూఢిల్లీ,జూలై 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** భవిష్యత్‌లో పేపర్ లీక్‌లు అరికట్టేందుకే యాంటీ పేపర్ లీక్ బిల్లును తీసుకువస్తున్నట్లు కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ స్పష్టం చేశారు. మంగళవారం యాంటీ పేపర్ లీక్ బిల్లుపై లోక్‌సభలో చర్చలో మాట్లాడుతూ.. దేశ చరిత్రలోనే ఈ చట్టం ఒక మైలురాయిగా నిలుస్తుందని జితేంద్ర సింగ్ అభివర్ణించారు. విద్యార్థుల భవిష్యత్ కోసం మోదీ కృషి చేస్తున్నారని వివరించారు. దేశవ్యాప్తంగా పేపర్ లీక్‌లు జరుగుతున్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ హయాంలోనూ ఆర్‌ఆర్‌బీ పేపర్ లీక్ అయ్యిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పాలనలో ఎన్నోసార్లు పరీక్షా పత్రాలు లీకయ్యాయని మండిపడ్డారు. అయితే పరీక్షల నిర్వహణలో సంస్కరణలను కాంగ్రెస్ వ్యతిరేకించిందని తెలిపారు. 2010లో ఎన్‌టిఎ ఏర్పాటు విజ్ఞప్తిని కాంగ్రెస్ పట్టించుకోలేదని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. నీట్ పరీక్షా పత్రం లీక్, విద్యా వ్యవస్థలో సంస్కరణలు తీసుకురావాలంటూ కాక్రోచ్ జనతా పార్టీ చేపట్టిన ఆందోళనలు తీవ్ర రూపం దాల్చడంతో కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్.. తన పదవికి రాజీనామా చేశారు. పేపర్ల లీకులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు కేంద్రం చర్యలు చేపట్టింది. అందుకోసం 2024 నాటి ప్రవేశ పరీక్షల చట్ట సవరణ బిల్లును సోమవారం లోక్‌సభలో కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ ప్రవేశపెట్టారు. ఈ క్రమంలో విద్యార్థులు, యువత పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి పేపర్ లీక్ నిరోధక బిల్లు నిదర్శనమని జితేంద్రసింగ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనూ ఇటువంటి ఘటనలు చోటుచేసుకున్నాయన్నారు. ఇవి క్రమంగా వ్యవస్థాగత నేరాలుగా మారాయని, వీటిని అరికట్టేందుకే చట్టంలో మార్పులు చేస్తున్నామని సభకు వివరించారు. 2009, 2011లో ఎన్నో పేపర్‌లు లీకయ్యాయి. 2012లో ఎయిమ్స్ ప్రవేశ పరీక్ష పేపర్ లీక్ అయ్యింది. యూపీ, తమిళనాడుల్లోనూ ఈ ఘటనలు చోటుచేసు కున్నాయి. ఎన్నో ప్రవేశ, ఉద్యోగ నియామక పరీక్షల పేపర్లు లీక్ అయ్యాయి. వీటిని అరికట్టేందుకు 1992, 2010లోనూ ప్రయత్నాలు జరిగాయి. అయితే, అవి ఎందుకు పూర్తి కాలేదో నాటి పాలకులే సమాధానం చెప్పాలి. క్రమంగా ఇవి వ్యవస్థాగత నేరాలుగా మారాయి. ఇటీవల నీట్ పేపర్ లీక్ విషయం తెలియగానే ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. ఇటువంటి నేరాలను అరికట్టేందుకు ప్రస్తుతం తీసుకొచ్చిన బిల్లు ఎంతో ఉపయోగకరం. నిందితులను కఠినంగా శిక్షించేందుకు బిల్లులో నిబంధనలు రూపొందించాం. దోషులకు శిక్షలను పదేళ్లకు పెంచాం. లీకేజీ గ్యాంగ్‌లకు జరిమానాను రూ.కోటి నుంచి రూ.10 కోట్లకు పెంచాం. కేసుల విచారణకు ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేశాం అని కేంద్ర మంత్రి పేర్కొన్నారు.

# నిరసనకారులపై చర్యలు వద్దు

(మొదటి పేజీ తరువాయి)

సంబంధించిన పిటిషన్లపై విచారణ సందర్భంగా, అత్యున్నత న్యాయస్థానం పోలీసుల తీరును తప్పుబట్టింది. శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును రాజ్యాంగం కల్పించిందని గుర్తుచేసింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. 'నిర్దోషులపై అతిక్రమణలు, దౌర్జన్యాలకు పాల్పడిన వారు ఎంతటి వారైనా చట్టం ఊరుకోదు, తన పని తాను చేసుకుపోతుంది' అని ధర్మాసనం హెచ్చరించింది. ఈ ఘటనలపై 'స్వతంత్ర విచారణ' జరగాల్సిన అవసరం ఉందని కోర్టు అభిప్రాయపడింది. 'బాధ్యులను తేల్చనప్పుడు, విచారణకు అర్థమే లేదు' అని వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్యంలో శాంతియుత నిరసనలు తెలుపడం పౌరుల ప్రాథమిక హక్కు అని అత్యున్నత కోర్టు స్పష్టం చేసింది. నీట్ పరీక్షలో అక్రమాలపై న్యాయం కోరుతూ విద్యార్థులు ఆందోళనలు చేస్తున్న తరుణంలో, వారిపై బలాన్ని ప్రయోగించడం సరికాదని కోర్టు భావించింది. ఈ ఆందోళనల సమయంలో విద్యార్థులపై జరిగిన దాడి మాత్రమే కాకుండా, గాయపడిన పోలీసుల రక్షణ, వారి భద్రతా పరికరాల గురించి కూడా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని కోర్టు పేర్కొంది. శాంతిభద్రతల నిర్వహణ అనేది ద్వితీయ ప్రాధాన్యం కాకూడదని స్పష్టం చేసింది. దేశవ్యాప్తంగా వివిధ సందర్భాల్లో జరుగుతున్న నిరసనల సమయంలో శాంతిభద్రతల నిర్వహణకు, అల్లర్లను అదుపు చేయడానికి సంబంధించి ఒకే విధమైన ప్రొటోకాల్ అవసరమని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. వేర్వేరు ప్రాంతాల్లో పోలీసులు వేర్వేరుగా ప్రవర్తించడం సరికాదని, నిర్దిష్ట నియమావళి ఉండాలని సూచించింది.

# భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

**హైదరాబాద్,జూలై 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాబోయే రెండు, మూడు రోజుల్లో రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తాయని కేంద్ర వాతావరణ శాఖ సూచించిన నేపథ్యంలో ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్రంలో వాతావరణ పరిస్థితులు, వ్యవసాయ ప్రత్యామ్నాయ ప్రణాళిక, వనమహోత్సవం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, ఎస్.పీ లతో మంగళవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం నుండి టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. సి.ఎస్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ఐదు, ఆరు జిల్లాలో సాధారణ వర్షపాతం నమోదు కాగా 26 జిల్లాల్లో లోటు వర్షపాతం నమోదైందన్నారు. వ్యవసాయ శాఖ రూపొందించిన ప్రత్యామ్నాయ ప్రణాళికలో భాగంగా జిల్లాల్లో విత్తన మేళాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రత్యామ్నాయ పంటల విషయంలో ఏవిధమైన సహాయం కావాలన్నా అందించేందుకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉందని సిఎస్ తెలిపారు. కాగా, రానున్న రెండు రోజుల్లో రాష్ట్రంలో విస్తృత స్థాయిలో కురుస్తాయన్న భారత వాతావరణ శాఖ తాజా సూచనల నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లను ఆదేశించారు.ప్రధానంగా, వివిధ శాఖలతో సమన్వయంతో పని చేయాలన్నారు. భద్రాచలం, ములుగు, నిర్మల్ జిల్లాలలో ఎన్‌డిఆర్ఎఫ్ ఈ బృందాలను అందుబాటులో ఉంచామన్నారు. హైదరాబాద్, ఇతర ప్రధాన కేంద్రాల్లో ఉన్న ఎన్‌డిఆర్ఎఫ్ బృందాలను కూడా అవసరం ఉన్న చోటుకు తరలిస్తామన్నారు. ఈ టెలీ కాన్ఫరెన్స్ లో ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీమ్,కార్యదర్శులు దాసరి హరిచందన, సురేంద్ర మోహన్ పాల్గొన్నారు.

# రైతుకు సాంకేతికత చేరవేయడమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

మంగళవారం రైతునేస్తం 100వ ఎపిసోడ్‌ను ప్రభుత్వం ఘనంగా నిర్వహించింది. సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి పాల్గొని ప్రసంగించారు. రైతు - శాస్త్రవేత్త - అధికారుల అనుసంధానానికి దేశంలోనే తొలి డిజిటల్ వేదిక రైతునేస్తమని అన్నారు. 2024 మార్చి 6న ప్రారంభమైన రైతునేస్తం.. నేడు 100 ఎపిసోడ్లు పూర్తి చేసుకుందని తెలిపారు. ఇప్పటివరకు 27.30 లక్షల మందికి పైగా రైతులకు ప్రయోజనం చేకూరినట్లు వెల్లడించారు.

ప్రతి మంగళవారం రైతుల ప్రశ్నలకు ప్రత్యక్షంగా శాస్త్రవేత్తలు సమాధానాలు ఇస్తున్నారని మంత్రి తెలిపారు. ఎల్-నినో సవాళ్లను ఎదుర్కోవడంలో రైతునేస్తం కీలక పాత్ర పోషిస్తుందన్నారు. అధిక నీరు అవసరమయ్యే వరి సాగుపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆయిల్ పామ్, ఉద్యాన, తక్కువ నీటితో సాగయ్యే పంటలపై దృష్టి సారించాలన్నారు. జులైలో 27 శాతం వర్షపాతం లోటు నమోదైందని వెల్లడించారు. ఆగస్టు 10 ప్రాంతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందన్నారు. భూగర్భ జలాల సమాచారాన్ని రైతులకు ఎప్పటికప్పుడు అందించాలని అధికారులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా వివిధ జిల్లాలకు చెందిన ఆదర్శ రైతులను మంత్రి సన్మానించారు.

# భూ వివాదాల్లేని తెలంగాణ నిర్మాణంలో రీ-సర్వే కీలక ఘట్టం

(మొదటి పేజీ తరువాయి)

గుర్తింపు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. మంగళవారం సచివాలయంలోని తన కార్యాలయంలో రీ-సర్వే జరుగుతున్న గ్రామాల్లో పురోగతి, ప్రజల స్పందన, ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై రెవెన్యూ, సర్వే అధికారులతో మీక్షించారు. సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా తొలి దశలో జిల్లాకు 70 గ్రామాల చొప్పున ఎంపిక చేసిన 2,240 గ్రామాల్లో రీ-సర్వే కార్యక్రమం కొనసాగుతోందన్నారు. ఈ రీసర్వేపై ప్రజల్లో పూర్తి అవగాహన కల్పించేందుకు ప్రతి గ్రామంలో గ్రామసభలు నిర్వహించాలని, రీ-సర్వే వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు, భూ యజమానులకు వివరించాలని అధికారులకు సూచించారు. ప్రజల సహకారంతోనే ఈ కార్యక్రమం విజయవంతమవుతుందని తెలిపారు. రీ-సర్వే జరుగుతున్న ప్రతి గ్రామంలో అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని, ప్రజలు వ్యక్తం చేసే సందేహాలను వెంటనే నివృత్తి చేయాలని మంత్రి గారు ఆదేశించారు.

భూముల హద్దుల నిర్ధారణలో పారదర్శకత పాటిస్తూ ప్రతి దశలో ప్రజలను భాగస్వాములుగా చేయాలని సూచించారు. రీ-సర్వే పనులను కలెక్టర్లు స్వయంగా పర్యవేక్షించాలని, వారానికోసారి పురోగతిని సమీక్షించాలని ఆదేశించారు. రెవెన్యూ, సర్వే శాఖ అధికారులు పూర్తి సమన్వయంతో పనిచేసి నిర్ణీత లక్ష్యాలను సాధించాలని చెప్పారు. ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. భూమి రైతుకు కేవలం ఆస్తి మాత్రమే కాదని, అది కుటుంబ జీవనాధారమని పేర్కొన్న మంత్రి, దశాబ్దాలుగా కొనసాగుతున్న భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపేందుకే ప్రభుత్వం అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రీ-సర్వే చేపట్టిందన్నారు. డీజీపీఎస్, రోవర్స్, జీఐఎస్ వంటి ఆధునిక సాంకేతికత తో శాస్త్రీయ పద్ధతిలో సర్వే నిర్వహించడం వల్ల ప్రతి కమతానికి ఖచ్చితమైన హద్దులు నిర్ణయించబడ తాయని తెలిపారు. రీ-సర్వే పూర్తయిన అనంతరం ప్రతి సర్వే నంబర్‌కు ప్రత్యేక భూదార్ నంబర్ కేటాయించి, భూ భారతి పోర్టల్‌లో నమోదు చేయడం ద్వారా భూముల యాజమాన్యంపై శాశ్వత స్పష్టత ఏర్పడుతుందని మంత్రి తెలిపారు.

దీనివల్ల భూ రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్లు మరింత పారదర్శకంగా, వేగవంతంగా జరుగుతాయని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని అధికారులు కేవలం ప్రభుత్వ విధిగా కాకుండా ప్రజల జీవితాలను ప్రభావితం చేసే కీలక బాధ్యతగా భావించి అంకితభావంతో పనిచేయాలని మంత్రి పొంగులేటి సూచించారు. ప్రభుత్వం నిర్దేశిరచిన లక్ష్యాల మేరకు రీ-సర్వేను విజయవంతంగా పూర్తి చేసి, భూ వివాదాల్లేని తెలంగాణ నిర్మాణానికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. నక్షా లేని 373 గ్రామాల్లో కూడా రీసర్వే చురుకుగా సాగుతోందని వీలైనంత త్వరితగతిన సర్వేను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఆయా గ్రామాల్లో అధికారులు సర్వేకు వెళ్లినప్పుడు ముందుగానే పట్టాదారులకు విధిగా నోటీసులు ఇవ్వాలని అదేవిధంగా ఆ గ్రామంలో ప్రభుత్వ భూములకు మార్కింగ్ చేయాలని గ్రామకంఠం హద్దులను నిర్ణయించిన తర్వాతే సర్వే చేపట్టాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వారు సంతృప్తి చేందేలా సర్వే చేపట్టాలని ఏది చేసినా ప్రజా కోణంలోనే చేయాలని అన్నారు.

# దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా సాకారమయ్యే వరకు పోరాటం ఆగదు

**ఆగస్టు 3 నుండి 7 వరకు అన్ని జిల్లాల్లో శాంతియుత మహాదీక్షలు**

**ఆగస్టు 10న హన్మకొండ నుండి వరంగల్ కలెక్టరేట్ వరకు భారీ నిరసన ర్యాలీ**

**'దళిత క్రైస్తవ ఐక్యవేదిక' వ్యవస్థాపక అధ్యక్షులు ఈర్ల కుమార్ మాదిగ పిలుపు**





**హనుమకొండ జూలై 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** మతం వ్యక్తిగతం, కులం సామాజికం అని... సామాజిక వివక్ష కొనసాగుతున్నంత కాలం దళిత క్రైస్తవులకు ఎస్సీ (SC) హోదా కల్పించాల్సిందేనని దళిత క్రైస్తవ ఐక్యవేదిక (DCIV) వ్యవస్థాపక అధ్యక్షులు ఈర్ల కుమార్ మాదిగ డిమాండ్ చేశారు. హన్మకొండలోని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్య బద్ధంగా దళిత క్రైస్తవుల హక్కుల సాధన కోసం చేపట్టబోయే వరుస ఆందోళన కార్యక్రమాల వివరాలను ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. ఆగస్టు 3 నుండి 7 వరకు (5 రోజులు) రెండు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని జిల్లా కేంద్రాల్లో దళిత క్రైస్తవ శాంతియుత మహాదీక్షలు.ఆగస్టు 10న (బ్లాక్ డే) 1950 ఆగస్టు 10న రాష్ట్రపతి ఉత్తర్వుల ద్వారా దళితుల మత స్వేచ్ఛను కాలరాసిన రోజైన 'బ్లాక్ డే' సందర్భంగా.. హన్మకొండ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం నుండి వరంగల్ జిల్లా కలెక్టరేట్ వరకు భారీ శాంతియుత నిరసన ర్యాలీ.రాజ్యాంగ హక్కుల పరిరక్షణ, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 (సమానత్వ హక్కు), 15 (మత వివక్ష నిరసన), 25 (మత స్వేచ్ఛ) ప్రకారం మతం ప్రాతిపదికన ఎస్సీ హోదాను నిరాకరించడం రాజ్యాంగ విరుద్ధం.ఇతర ఆధిపత్య, బీసీ, ఎస్టీ వర్గాల ప్రజలు చర్చిలకు వెళ్లినా వారి కులం, కేటగిరీ మారవు. కానీ దళితులు క్రైస్తవాన్ని స్వీకరిస్తే ఎస్సీ హోదా పోవడం తీవ్రమైన అన్యాయం.కమిషన్ల సిఫార్సుల అమలు: 1955 కాకా కలేకర్ కమిషన్ ద్వారా దళిత సిక్కులకు, 1990లో దళిత బౌద్ధులకు ఎస్సీ హోదా కల్పించారు. అలాగే దళిత క్రైస్తవులకు కూడా ఎస్సీ హోదా ఇవ్వాలని జస్టిస్ రంగనాథ్ మిశ్రా కమిషన్ చేసిన సిఫార్సులను వెంటనే అమలు చేయాలి. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో దేశ వ్యాప్తంగా ఉన్న ఎంపీలందరూ దళిత క్రైస్తవుల ఎస్సీ హోదాపై గళమెత్తి, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలి.ఈ మహాదీక్షలు మరియు నిరసన ర్యాలీలో తెలుగు రాష్ట్రాలలోని బిషప్‌లు, పాస్టర్లు, చర్చి లీడర్లు, దళిత సంఘాలు, ప్రజాస్వామ్యవాదులు, మేధావులు, మహిళలు స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఐక్యవేదిక రాష్ట్ర నేతలు మాదాసి బిక్షపతి మాదిగ, సందేలా లాజర్, ఎర్రోళ్ల బాబు, నాగారపు స్వామి, మేకల బాబు, సిలువేరు నగేష్, జన్ను శ్యామ్, పాస్టర్లు దైవసేవకులు బరిగల జనార్దన్, నలగంటి విల్సన్, పాస్టర్ చిదిరల ముకేష్, డాక్టర్ గణిపాక క్రాంతి, ఆరిశం శంకర్, ఈర్ల హరినాథ్, వెండి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక ఓటరు జాబితా సవరణపై సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ సమీక్ష

**పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఓటరు జాబితా సవరణ పూర్తి చేయాలి సబ్ కలెక్టర్**

**ఎన్నికల సంఘం మార్గదర్శకాల అమలుకు రాజకీయ పార్టీల సహకారం కోరిన అధికారులు**






**కల్లూరు, జూలై 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపట్టిన ప్రత్యేక సత్వర ఓటరు జాబితా సవరణ కార్యక్రమం ఎస్ఐఆర్ 2026 అమలుపై మంగళవారం కల్లూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ అధ్యక్షతన గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ మాట్లాడుతూ ఓటరు జాబితా సవరణ కార్యక్రమం అమలులో ఇప్పటివరకు చేపట్టిన చర్యలు, ప్రస్తుతం కొనసాగుతున్న ప్రక్రియలు, ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు సమగ్రంగా వివరించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, సమయానుకూలంగా విజయవంతంగా పూర్తి చేసేందుకు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తి సహకారం అందించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో కల్లూరు తహసీల్దార్ బ్రహ్మేశ్వరరావు, తల్లాడ తహసీల్దార్ కరుణాకర్ రెడ్డి, కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ, మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్, కౌన్సిలర్ యూత్ మండల అధ్యక్షుడు, ప్రతాప్ ల్యాబ్ అధినేత పెడకంటి రామకృష్ణ, కౌన్సిలర్ ఎండి ఇస్మాయిల్, సయ్యద్ ఇంతియాజ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పొట్రూ అర్జున్ రావు, పట్టణ అధ్యక్షులు షేక్ ఉస్మాన్, సిపిఎం నాయకులు తన్నీరు కృష్ణార్జునరావు, తల్లాడ మండల అధ్యక్షులు గొడుగునూరు లక్ష్మారెడ్డి, వివిధ పార్టీల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# అక్షర దేవాలయానికి 'ఆత్మీయ' వితరణ




**- నేలకొండపల్లి బాలికల గురుకుల పాఠశాలకు సీలింగ్ ఫ్యాన్ వితరణగా అందించిన ప్రముఖ జర్నలిస్ట్ దుబ్బాకుల శ్రీనివాసరావు**



**ఖమ్మం ప్రతినిధి, జూలై 28 (పిసిడబ్ల్యూ న్యూస్) :** 'విద్యాలయం సమాజ నిర్మితికి పునాది... దానికి అందించే చిన్న సాయమైనా ఆ దివ్య జ్యోతిని మరింత ప్రకాశవంతం చేస్తుంది.' ఇదే స్ఫూర్తితో ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలోని తెలంగాణ ప్రభుత్వ బాలికల గురుకుల పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థినుల సంక్షేమం కోసం ప్రముఖ జర్నలిస్ట్ దుబ్బాకుల శ్రీనివాసరావు తన సతీమణి సుజాతతో కలసి తన ఉదారతను చాటుకున్నారు. ఉక్కపోత, దోమల సమస్య నుండి పిల్లలకు ఊరట లభించి, ఆహ్లాదకరమైన వాతావరణంలో చదువుకోవాలనే ఉన్నతమైన కాంక్షతో మంగళవారం ఆయన పాఠశాలకు ఒక సీలింగ్ ఫ్యాన్‌ను వితరణగా అందజేశారు. సమాజంలో మార్పు కోసం నిరంతరం కలం పట్టే జర్నలిస్ట్... ఇలా విద్యార్థినుల కష్టాన్ని గుర్తించి భౌతికసాయం అందించడం పట్ల పాఠశాల యజమాన్యం, విద్యార్థినులు సంతోషం వ్యక్తం చేశారు. **దాతృత్వాన్ని అభినందించిన ప్రిన్సిపాల్ గంధసిరి లలిత** పాఠశాల అభివృద్ధిలో భాగస్వామియై, విద్యార్థినుల సౌకర్యార్థం సాయం అందించిన దుబ్బాకుల శ్రీనివాసరావును పాఠశాల ప్రిన్సిపాల్ గంధసిరి లలిత ప్రత్యేకంగా అభినందించి, ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ... "పాఠశాల కేవలం విద్యను మాత్రమే నేర్పే స్థలం మాత్రమే కాదు, అది ప్రతి బాలిక భవిష్యత్తును తీర్చిదిద్దే దేవాలయం అన్నారు. భావి భారత పౌరులుగా ఎదుగుతున్న మన ఆడబిడ్డల భవిష్యత్తుకోసం, పాఠశాల పురోగతి కోసం ప్రతి ఒక్కరూ తమవంతు చేదోడు వాదోడుగా నిలవాలన్నారు. శ్రీనివాసరావు లాగా మంచి మనసుతో ముందుకు వచ్చే దాతల సాయం, విద్యార్థులకు ఎంతో ప్రోత్సాహాన్ని ఇస్తుందన్నారు."అంతేకాకుండా, క్రమశిక్షణే ధ్యేయంగా విద్యార్థినులను తీర్చిదిద్దుతూ వారి శ్రేయస్సు కోసం అహరహం శ్రమిస్తున్న పాఠశాల అధ్యాపకులు, సిబ్బంది, స్కూల్ చైర్మన్, కమిటీ సభ్యులను ప్రిన్సిపాల్ ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. **కృషి, క్రమశిక్షణతోనే అగ్రస్థానం... దాతలకు పిలుపు!** పాఠశాలకు లభిస్తున్న ఈ ఆత్మీయ ప్రోత్సాహాన్ని పునాదిగా చేసుకుని, గురుకుల విద్యార్థినులు కూడా క్రమశిక్షణతో చదువుకుని రాష్ట్రస్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించి విద్యాకుసుమాలుగా వికసించాలని ఆకాంక్షించారు. విద్యార్థినులను భావి భారత నిర్మాతలుగా తీర్చిదిద్దడంలో అధ్యాపక బృందం మరింత అంకితభావంతో, కష్టపడి నడిపించాలని కోరారు.పాఠశాల మౌలిక వసతుల కల్పనకు, విద్యార్థినుల సమగ్ర వికాసానికి దాతలు, సమాజంలోని శ్రేయోభిలాషులు తమవంతు సహాయ సహకారాలు అందించడానికి ముందుకు రావాలని ఆత్మీయ పిలుపునిచ్చారు. వైస్ ప్రిన్సిపాల్ దుర్గ, స్కూల్ చైర్మన్ తంగిరాల నరసింహారావు, గురుకుల కమిటీ మెంబర్ బి. ప్రభాకర్, పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థినులు పాల్గొన్నారు.




## కామారెడ్డిపల్లి రైతు వేదికలో వరికి బదులుగా ఆరుతడి పంటల సాగుపై రైతులకు అవగాహన

**పరకాల, జూలై 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల మండలంలోని కామారెడ్డిపల్లి రైతు వేదికలో మంగళవారం రోజు రైతులకు వరి సాగుకు బదులుగా ఆరుతడి పంటల సాగు మరియు ఫామ్ పాండ్‌ల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.ఈ సందర్భంగా పరకాల మండల వ్యవసాయ అధికారి ఎస్. శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రస్తుత వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు అధిక నీరు అవసరమయ్యే వరి పంటకు బదులుగా కంది, పెసర, మినుము, జొన్న, సజ్జ వంటి ఆరుతడి పంటలను సాగు చేయాలని సూచించారు. అలాగే వర్షపు నీటిని నిల్వ చేసేందుకు ఫామ్ పాండ్‌లను ఏర్పాటు చేసుకోవడం ద్వారా నీటి సంరక్షణతో పాటు పంటలకు అవసరమైన సమయంలో నీటిని వినియోగించుకోవచ్చని వివరించారు. వ్యవసాయ విస్తరణ అధికారి (AEO) అహ్మద్ రజా , గ్రామ సర్పంచ్ శ్రీమతి చిర్రా అనిత రాజయ్య , ఉపసర్పంచ్ సీపతి మౌనిక తిరుపతి, పంచాయతీ కార్యదర్శి మరియు రైతులు పాల్గొన్నారు.

## మల్లంపల్లి సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర మంత్రి సీతక్క...

**● ల్యాద రాధభాయి చిత్రపటానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన మంత్రి...**



**మల్లంపల్లి మండల ప్రతినిధి జూలై 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లా మల్లంపల్లి గ్రామ సర్పంచ్ ల్యాద శ్యామ్‌రావు గారి తల్లి ల్యాద రాధభాయి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, మంగళవారం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క రాధభాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చుతూ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు సూచించారు.మంత్రి వెంట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, మల్లంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెరుకుపల్లి శ్రీకాంత్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు చంద రామ్, ఉపసర్పంచ్ అంకం సురేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్ చారి, ముద్దనూరు తండా సర్పంచ్ రాజేందర్, ఎగ్జిక్యూటివ్ సభ్యుడు చిట్టిరెడ్డి రామ్‌రెడ్డి, కక్కెర్ల సాంబయ్య, కొంగ నరేందర్, మాచర్ల రవి, మార్జి రాజేశ్వరరావు, హుస్సేన్‌పల్లి గోపి, షాపూర్ మహేందర్, షాపూర్ సుధాకర్, బోరు శీను, మహమ్మద్ మోసిన్, బద్రి, కొంగరి పైడి, కొంగరి సురేష్‌తో పాటు జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పని వేళల్లోనే మల్లంపల్లి ప్రభుత్వ వెటర్నరీ ఆస్పత్రికి తాళం.. బీజేపీ మండల అధ్యక్షుడు బైకాని మహేందర్ యాదవ్ ఆగ్రహం



**మల్లంపల్లి మండల ప్రతినిధి జూలై 28(పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లా మల్లంపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ వెటర్నరీ ఆస్పత్రిని బీజేపీ మల్లంపల్లి మండల అధ్యక్షుడు బైకాని మహేందర్ యాదవ్ ఆకస్మికంగా సందర్శించారు. ప్రభుత్వ నిర్ణయించిన పని వేళల్లోనే ఆస్పత్రికి తాళం వేసి ఉండటంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ ఆస్పత్రులు ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన సమయంలోనే మూసివేయడం తీవ్ర బాధ్యతారాహిత్యమని విమర్శించారు. అత్యవసర పరిస్థితుల్లో రైతులు, పశుపాలకులు ఎవరిని సంప్రదించాలి? పశువులకు వైద్య సేవలు ఎలా అందాలనే ప్రశ్నలను లేవనెత్తారు.అంతేకాకుండా, ఆస్పత్రి వద్ద విధుల్లో ఉన్న వైద్యులు, సిబ్బంది పేర్లు, సంప్రదింపు నంబర్లు, అత్యవసర సేవల ఫోన్ నంబర్లు, పని వేళల వివరాలు వంటి కనీస సమాచారం కూడా ప్రదర్శించకపోవడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆయన అన్నారు. దీంతో అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారులు వెంటనే ఈ ఘటనపై విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవడంతో పాటు, అన్ని ప్రభుత్వ వెటర్నరీ ఆస్పత్రుల్లో పని వేళలు, సిబ్బంది వివరాలు, అత్యవసర సంప్రదింపు నంబర్లను తప్పనిసరిగా ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని బీజేపీ మండల అధ్యక్షుడు బైకాని మహేందర్ యాదవ్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మల్లంపల్లి మండల ఉపాధ్యక్షులు కొండ యుగేందర్, బండి బాబు, జనరల్ సెక్రటరీ ఎండిగ రాజు, కార్యదర్శి పోతరాజు సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం..



**రామడుగు, జులై 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు గ్రామానికి చెందిన బుడగ జంగాల కులానికి చెందిన నూనె రజిత నిరుపేద కుటుంబానికి చెందినవారు. ఆమె భర్త మృతి చెందడంతో కుటుంబ బాధ్యత మొత్తం ఆమెపై పడింది. ఆమెకు ముగ్గురు ఆడపిల్లలు ఉండగా, ఒక కుమారుడు మతిస్థిమితం కోల్పోయి ఉన్నాడు.అ కుటుంబ పరిస్థితిని నాగిశేఖర్ సముద్రాల శ్రీనివాస్ తెలియజేయగా అమెరికాలో ఉన్న తోట సత్యం దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి ఆ కుటుంబానికి అండగానిలిచారు. కుటుంబానికి ప్రతినెల ₹2,000 విలువైన కిరాణా సామగ్రిని అందిస్తానని తోట సత్యం రాతపూర్వకంగా హామీ ఇచ్చారు. ఈ సహాయాన్ని నాగి శేఖర్ సముద్రాల శ్రీనివాస్ ద్వారా కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా నూనె రజిత కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తూ, తమ కుటుంబానికి అండగా నిలిచిన తోట సత్యం కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

PCW తెలుగు దినపత్రిక



## అనారోగ్యంతో మృతి చెందిన అజ్మీరా రాములు కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర మంత్రి సీతక్క...

● బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి..

అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా..



**మల్లంపల్లి మండల ప్రతినిధి జులై 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లా మల్లంపల్లి మండలం శ్రీనగర్ గ్రామానికి చెందిన అజ్మీరా రాములు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ జల సరఫరా శాఖ మంత్రి శ్రీమతి దనసరి అనసూయ (సీతక్క) మంగళవారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క అజ్మీరా రాములు చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. కుటుంబ పెద్దను కోల్పోవడం తీరని లోటని పేర్కొంటూ, ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ తరఫున అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా కల్పిస్తూ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి పరిస్థితిని తెలుసుకుని, అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. మంత్రి సీతక్క వెంట ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, ములుగు ఆత్మ కమిటీ చైర్మన్ కొండం రవీందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు, సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జలసిరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి: రాష్ట్ర మంత్రి సీతక్క

### వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలు పెంచుకుందాం ఇంకుడు గుంతల నిర్మాణానికి ప్రజలు ముందుకు రావాలి



**జేడీ మల్లంపల్లి, జూలై 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'జలసిరి' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) పిలుపునిచ్చారు. మంగళవారం ములుగు, మల్లంపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాల్లో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశాలు, జలసిరి అవగాహన సదస్సులకు మంత్రి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామాల అభివృద్ధి, సమస్యల పరిష్కారానికి సర్వసభ్య సమావేశాలు ఉత్తమ వేదికలని పేర్కొన్న మంత్రి, అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. "ఇంటింటికి ఇంకుడు గుంత ఊరి కోసం ఊటకుంట పంట కోసం పంటకుంట" అనే నినాదంతో వర్షపు నీటిని ఒడిసిపట్టే కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని పిలుపునిచ్చారు. ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతలు, గ్రామాల్లో ఊటకుంటలు, వ్యవసాయ భూముల్లో పంటకుంటల నిర్మాణం ద్వారా భూగర్భ జలాలు పెరిగి భవిష్యత్ తరాలకు నీటి కొరత రాకుండా చూడవచ్చని తెలిపారు. రాబోయే రెండు రోజుల్లో గ్రామసభలు నిర్వహించి, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద చేపట్టాల్సిన అభివృద్ధి పనులను గ్రామస్థుల అభిప్రాయాలతో తీర్మానించాలని సూచించారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం మంత్రి సీతక్క జలసిరి కార్యక్రమ ప్రచార కరపత్రాన్ని ఆవిష్కరించి, కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు భానోత్ రవిచందర్, మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు రేగ కళ్యాణి, పంచాయతీరాజ్ సంచాలకులు భగవాన్ రెడ్డి, ఆత్మ కమిటీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి కొమురయ్య, ఎంపీడీవోలు సందీప్, రహీం, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వర్షాభావాన్ని ఎదుర్కొనేందుకు రైతులకు దిశానిర్దేశం

- కల్లూరులో కాంటింజెన్సీ ప్లానింగ్ విత్తన మేళా నిర్వహణ.. ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన: మండల వ్యవసాయ అధికారి ఎం రూప



**కల్లూరు, జూలై 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** వర్షాభావ పరిస్థితులు, ఆలస్యంగా కురిసే వర్షాలు, ఇతర ప్రకృతి వైపరీత్యాలను దృష్టిలో ఉంచుకుని రైతులకు ప్రత్యామ్నాయ సాగు విధానాలపై అవగాహన కల్పించేందుకు కల్లూరు రైతు వేదికలో మంగళవారం కాంటింజెన్సీ ప్లానింగ్ విత్తన మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి ఎం. రూప మాట్లాడుతూ, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులు ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకుని సాగు చేయడం ద్వారా నష్టాలను తగ్గించుకోవచ్చని తెలిపారు. అందులో భాగంగా అవసరమైన నాణ్యమైన విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచేందుకు ఈ విత్తన మేళాను నిర్వహించినట్లు వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు రైతులకు మెట్ట ప్రాంతాలకు అనువైన పంటల ఎంపిక, విత్తన శుద్ధి, సమతుల్య ఎరువుల వినియోగం, చీడపీడల నివారణ, నీటి యాజమాన్య పద్ధతులపై శాస్త్రీయ సూచనలు అందించారు. అలాగే వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు అందుతున్న వివిధ సేవలు, నాణ్యమైన విత్తనాల లభ్యతపై అవగాహన కల్పించారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా శాస్త్రీయ సాగు పద్ధతులను అనుసరించి అధిక దిగుబడులు సాధించాలని అధికారులు రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్, కౌన్సిలర్ ఉబ్బన రాంబాబు, విత్తనాల డీలర్ పసుమర్తి రాంబాబు, వ్యవసాయ విస్తరణ అధికారి అమృత, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణంలో వేగం పెంచాలి: జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్



**మహబూబాబాద్ జిల్లా జూలై 28(పి.సి.డబ్ల్యూ న్యూస్):** యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల భవన నిర్మాణంలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టి అనుమతులు చేసి ప్రారంభించిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల భవన నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు జిల్లా కలెక్టర్, మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం ఎర్రకుంట తండా, బొద్దిగొండ, కురవి మండలం అయ్యగారిపల్లి గ్రామాలలో రెండు పాఠశాలలు మంజూరు కాగా ఒక్కో స్కూలుకు 200 కోట్ల చొప్పున 400 కోట్ల నిధులతో జిల్లాలో నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. అట్టి పనులను సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. తెలంగాణ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ అనేది తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన ప్రతిష్ఠాత్మక విద్యా కార్యక్రమం. దీని ప్రధాన లక్ష్యం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అత్యున్నత ప్రమాణాల రెసిడెన్షియల్ విద్యను అందించడం. కోసం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో బాలురకు ఒకటి, బాలికలకు ఒకటి చొప్పున యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేయాలనే లక్ష్యం. ప్రతి పాఠశాలలో 5వ తరగతి నుండి ఇంటర్మీడియట్ (12వ తరగతి) వరకు బోధన ఉంటుందని అన్నారు. ఒక్కో పాఠశాలలో సుమారు 2,560 మంది విద్యార్థులకు వసతి, విద్య అందించేలా రూపకల్పన ఆధునిక తరగతి గదులు, సైన్స్ & కంప్యూటర్ ల్యాబ్స్, డిజిటల్ లెర్నింగ్, గ్రంథాలయం, క్రీడా మైదానాలు, హాస్టల్, భోజనశాల వంటి సదుపాయాలు ఉంటాయన్నారు. మొదటి దశలో బాలికల పాఠశాలలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని, పేద మరియు గ్రామీణ విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాలల స్థాయి నాణ్యమైన విద్య అందించడం. పోటీ పరీక్షలు, ఉన్నత విద్య మరియు ఉపాధికి అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేయడం. ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయడం జరుగుతుందన్నారు. ఈ పథకం కోసం రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో యంగ్ ఇండియా స్కూల్స్ ఏర్పాటు చేయాలని, వాటితో పాటు విద్యా మౌలిక సదుపాయాల అభివృద్ధికి భారీ పెట్టుబడులను ప్రణాళికలో పెట్టింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఈడబ్ల్యుసి ఇంజనీర్ అరుణ్ కుమార్, గూడూరు, కురవి తహసిల్దారులు విజయ, కోమల, ఎంపీడీవో వీరబాబు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సర్‌పై ప్రత్యేక దృష్టి సారించిన కవ్వంపల్లి..

● ఇంచార్జీతో కలిసి గ్రామాల్లో సమీక్షలు...



**మానకొండూర్ జూలై 28(పిసిడబ్ల్యూ న్యూస్):** మానకొండూర్ నియోజకవర్గంలో ఓటర్ల జాబితా సమగ్ర సవరణ ప్రక్రియ (సర్)పై ప్రత్యేక దృష్టి సారించిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గ్రామాల్లో పర్యటిస్తూ వాటి అమలు తీరుపై సమీక్షలు జరుపుతున్నారు. అందులో భాగంగానే మంగళవారం మానకొండూర్ మండలంలోని అన్నారం, దేవంపల్లి, మానకొండూరు గ్రామాల్లో పార్టీ నియోజకవర్గ సర్ ఇంచార్జీ కొండల్ రెడ్డితో కలిసి పర్యటించారు. ఆయా గ్రామాల్లో బూత్ లెవల్ ఏజెంట్లు, బీఎల్వోలతో సమీక్షలు జరిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, ఓటర్ల జాబితా సమగ్ర సవరణ ప్రక్రియ (ఎస్ఐఆర్) అత్యంత పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించేలా పార్టీ నాయకులు, బూత్ లెవల్ ఏజెంట్లు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో నమోదయ్యేలా కృషి చేయడంతో పాటు, అనర్హులు లేదా ద్వంద్వ నమోదులను గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు. ప్రతి బూత్ పరిధిలో ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలించాలని, ప్రజలకు అవసరమైన అవగాహన కల్పించాలని సూచించారు. బీఎల్వోలు ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు తమ విధులను నిష్పక్షపాతంగా నిర్వహించాలని కోరారు. సవరణ ప్రక్రియలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తాళ్లపల్లి సత్యనారాయణ, పార్టీ నాయకులు రేమిడి శ్రీనివాస్ రెడ్డి, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, మర్రి ఓదెలు యాదవ్, రామిడి తిరుమల్ రెడ్డి, పెంచాల కిషన్ రావు, నాగిశెట్టి రాజయ్య, రొంటాల లక్ష్మారెడ్డి, అంజిరెడ్డి, బుర్ర శ్రీధర్, బొట్ల కిషన్, ఇర్ఫాన్, తాళ్లపల్లి నరేష్, కోంద్ర సురేష్, శంకర్, కనకం అశోక్, మహేందర్, వేగోళం శ్రీనివాస్ గౌడ్ తోపాటు బీఎల్ఏలు, బీఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.



## ఆరోగ్య పరిరక్షణలో 'శ్రీ దిశ' సేవాలహరి



- శ్రీ దిశ హాస్పిటల్స్‌లో ఉచిత ఫైబ్రోస్కాన్ వైద్య శిబిరం విజయవంతం

- 150 మందికి పైగా లబ్ధి

- శ్రీ దిశ హాస్పిటల్ మేనేజ్‌మెంట్ ప్రతినిధి, ప్రముఖ న్యాయవాది మేకల సుగుణారావు



**ఖమ్మం, జూలై 28 (పిసిడబ్ల్యూ న్యూస్) :** వైద్యం అనేది కేవలం ఒక వృత్తి మాత్రమే కాదు... అది మానవాళికి చేసే మహోన్నతమైన సేవ. ప్రసిద్ధ వైద్యశాల 'శ్రీ దిశ హాస్పిటల్స్' ఇదే దివ్యమైన ఆశయంతో సామాన్య, మధ్యతరగతి ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందుబాటులోకి తెస్తూ సేవా పథంలో పయనిస్తోంది. ఇందులో భాగంగానే, ప్రజల ఆరోగ్య రక్షణే ధ్యేయంగా శ్రీ దిశ హాస్పిటల్స్ నిర్వహించిన 'ఉచిత ఫైబ్రోస్కాన్ వైద్య శిబిరం' మంగళవారం అత్యంత విజయవంతంగా ముగిసింది. ఈ ఉచిత సేవలను సుమారు 150 మందికి పైగా రోగులు వినియోగించుకుని లబ్ధి పొందారు. ఈ పూజ్యనీయమైన ఆరోగ్య సేవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డిసిసి బ్యాంక్ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం జ్యోతి ప్రజ్వలన చేసి శిబిరాన్ని ప్రారంభించారు. **ముందు జాగ్రత్తే ఆరోగ్యానికి శ్రీరామరక్ష** హాస్పిటల్ ప్రముఖ పల్మనాలజిస్ట్ డాక్టర్ క్రాంతికిరణ్ దేవ్, ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ వెంకటేశ్వర్లు మానవీయ కోణంలో మాట్లాడుతూ: 'నేటి ఆధునిక జీవనశైలి, కాలుష్యం, మారుతున్న ఆహార అలవాట్లు మరియు తాగునీటి వ్యత్యాసాల వల్ల జీర్ణవ్యవస్థ తీవ్రంగా ప్రభావానికి లోనవుతోంది. శరీరంలో అత్యంత కీలకమైన కాలేయం(లివర్) ఏ స్థాయిలో పనిచేస్తుందో, దాని ఆరోగ్య స్థితిగతులను కచ్చితత్వంతో తెలుసుకోవడానికి ఫైబ్రోస్కాన్ పరీక్ష ఎంతో దోహదపడుతుంది. కాలేయ వ్యాధులను ముందస్తుగా గుర్తించడం ద్వారా తగిన జాగ్రత్తలు, మెరుగైన వైద్య సలహాలు పొంది సంపూర్ణ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. పేద, నడుమధ్య తరగతి ప్రజలకు ఈ ఖరీదైన పరీక్ష ఉచితంగా అందుబాటులోకి తీసుకురావడమే మా ముఖ్య ఉద్దేశం. అన్నారు." **అత్యాధునిక వైద్యామృతం... అందరికీ అందుబాటు ధరల్లో..!** ఈ సందర్భంగా ఆస్పత్రి మేనేజ్‌మెంట్ ప్రతినిధి, ప్రముఖ న్యాయవాది మేకల సుగుణారావు మాట్లాడుతూ... శ్రీ దిశ హాస్పిటల్స్ ఎల్లప్పుడూ ప్రజల సంక్షేమానికే ప్రథమ ప్రాధాన్యం ఇస్తుందని పునరుద్ఘాటించారు. అన్ని రకాల అత్యవసర వైద్య సేవలను అందించేందుకు 24 గంటలూ అనుభవజ్ఞులు నిపుణులైన వైద్యుల బృందం సిద్ధంగా ఉంటుందిన్నారు. అదేవిదంగా అధునాతన వైద్య పరికరాలు, సుసజ్జితమైన ఆపరేషన్ థియేటర్లు, ప్రాణరక్షణ వ్యవస్థలతో కూడిన ఐసీయూ వసతులు అందుబాటులో ఉన్నాయి. మానవత్వంతో కూడిన నాణ్యమైన వైద్యాన్ని, సామాన్యుడికి సైతం అందుబాటులో ఉండేవిధంగా అత్యంత తక్కువ ధరలకే అందిస్తూ 'సేవా నిరతి'కి నిదర్శనంగా నిలుస్తున్నామని తెలిపారు. అత్యవసర సమయంలో ప్రజలు ఈ నాణ్యమైన వైద్య సేవలను వినియోగించుకోవాలని కోరారు. సమాజ శ్రేయస్సుకోసం నిర్వహించిన ఈ ఉచిత వైద్య శిబిరంలో యాదవ్ సంఘం జిల్లా అధ్యక్షులు కోడి లింగయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మూడుముంతుల గంగరాజు, ప్రముఖ వ్యాపారవేత్తలు కమతం రామకృష్ణ, సింగాల బిక్షం, మాజీ కార్పొరేటర్ కురాకుల వలరాజు, తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, ప్రముఖ జర్నలిస్టులు మందుల ఉపేందర్, రమేష్, హాస్పిటల్ ప్రతినిధులు అనిల్, అజయ్, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.



# శాతవాహన లో “ఆర్థిక శాస్త్రంలో కంప్యూటర్ అనువర్తనాలు విద్యార్థులకు డిజిటల్ నైపుణ్యాలు ” అంశంపై ఒకరోజు కార్యశాల

### “కార్యశాలల వలన మెరుగైన పాఠ్య విజ్ఞానం - ఆచార్య ఉమేశ్“





**కరీంనగర్ జిల్లా జూలై 28(పిసిడబ్ల్యూ న్యూస్):** శాతవాహన విశ్వవిద్యాలయ ఆర్థిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో “ఆర్థిక శాస్త్రంలో కంప్యూటర్ అనువర్తనాలు: విద్యార్థులకు డిజిటల్ నైపుణ్యాలు“ అనే అంశంపై ఆర్ట్స్ కళాశాలలో ఒకరోజు కార్యశాల విద్యా సాధికారత కార్యక్రమంలో భాగంగా అధ్యక్షత వహించిన ఆర్ట్స్, లా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. కే. పద్మావతి మాట్లాడుతూ వివిధ రకాల నైపుణ్యాల ప్రయోగాల ద్వారా పరిణితి సాధించాలని పేర్కొన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య . యు. ఉమేష్ కుమార్ మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో డిజిటల్ నైపుణ్యాలు ప్రతి విద్యార్థికి అత్యంత అవసరమని, తద్వారా ఉన్నత విద్య, మెరుగైన ఉపాధి అవకాశాలను పెంచుకోవాలని పిలుపునిచ్చారు. విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య పి. సతీష్ కుమార్ మాట్లాడుతూ ఆర్థిక శాస్త్ర విద్యార్థులకు ఆధునిక డిజిటల్ సాంకేతికతలను పరిచయం చేయడం ద్వారా పరిశోధన, డేటా విశ్లేషణలో ఎక్సెల్ సాఫ్ట్వేర్ ను ఉపయోగించి ఉత్తమ ఫలితాలను రాబట్టవచ్చని విశ్లేషించారు. కార్యశాల కన్వీనర్ డాక్టర్. కే. శ్రీవాణి మాట్లాడుతూ ప్రైవేటీకరణ, ప్రపంచీకరణలో భాగంగా విద్యార్థినీ విద్యార్థులు భవిష్యత్తులో ఆర్థిక శాస్త్రంలో కంప్యూటర్ అనువర్తనాలను ఉపయోగించి పరిశోధనలలో మెరుగైన ఫలితాలు రాబట్టవచ్చని వివరించారు. నాలుగు అంశాలపై ఏర్పాటు చేసిన కార్య శాలలో విద్యార్థులకు ఎంఎస్ ఆఫీసు, డేటా విశ్లేషణ, గ్రాఫ్‌లు, చార్టుల తయారీ, ఆర్థిక గణాంకాల ప్రాథమిక విశ్లేషణ, ఇంటర్నెట్ ఆధారిత నైపుణ్యాలు కృత్రిమ మేధస్సు వినియోగం మొదలగు డిజిటల్ సాధనాల వినియోగం గురించి రిసోర్స్ పర్సన్స్ ఆచార్య. జి.రామకృష్ణ, ఆచార్య . ఎం. వరప్రసాద్, డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ సోషల్ సైన్సెస్, డాక్టర్. కే. శ్రీవాణి ,అర్థశాస్త్ర విభాగపు అధిపతి, వివిధ అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించి ప్రాక్టీస్ చేయించారు. ఈ కార్యక్రమంలో విసి ఓ ఎస్ డి డాక్టర్. డి.హరికాంత్, కోఆర్డినేటర్ అకాడమిక్ ఎంపవర్మెంట్ ప్రోగ్రాం డాక్టర్. ఎన్. వి. శ్రీరంగ ప్రసాద్, ఆర్ట్స్ అండ్ లా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ అబ్రర్ ఉల్ బాకీ, కార్యశాల కో కన్వీనర్ డాక్టర్. డి. సత్యనారాయణ, డాక్టర్ .కే. విద్యాసాగర్ విశ్వవిద్యాలయ పరిధిలోని డిగ్రీ కళాశాల అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో వర్క్ షాప్ లో పాల్గొన్న విద్యార్థులకు ధృవపత్రాలు అందజేశారు.

# సర్‌పై ప్రత్యేక దృష్టి సారించిన కవ్వంపల్లి..

### • ఇంచార్జీతో కలిసి గ్రామాల్లో సమీక్షలు..





**మానకొండూర్ జూలై 28(పిసిడబ్ల్యూ న్యూస్):** మానకొండూర్ నియోజకవర్గంలో ఓటర్ల జాబితా సమగ్ర సవరణ ప్రక్రియ (సర్)పై ప్రత్యేక దృష్టి సారించిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గ్రామాల్లో పర్యటిస్తూ వాటి అమలు తీరుపై సమీక్షలు జరుపుతున్నారు. అందులో భాగంగానే మంగళవారం మానకొండూర్ మండలంలోని అన్నారం,దేవంపల్లి, మానకొండూరు గ్రామాల్లో పార్టీ నియోజకవర్గ సర్ ఇంచార్జీ కొండల్ రెడ్డితో కలిసి పర్యటించారు. ఆయా గ్రామాల్లో బూత్ లెవల్ ఏజెంట్లు, బీఎల్వోలతో సమీక్షలు జరిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, ఓటర్ల జాబితా సమగ్ర సవరణ ప్రక్రియ (ఎస్ఐఆర్) అత్యంత పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించేలా పార్టీ నాయకులు, బూత్ లెవల్ ఏజెంట్లు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో నమోదయ్యేలా కృషి చేయడంతో పాటు, అనర్హులు లేదా ద్వంద్వ నమోదులను గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు. ప్రతి బూత్ పరిధిలో ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలించాలని, ప్రజలకు అవసరమైన అవగాహన కల్పించాలని సూచించారు. బీఎల్వోలు ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు తమ విధులను నిష్పక్షపాతంగా నిర్వహించాలని కోరారు. సవరణ ప్రక్రియలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తాళ్లపల్లి సత్యనారాయణ, పార్టీ నాయకులు రేమిడి శ్రీనివాస్ రెడ్డి, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, మర్రి ఓదెలు యాదవ్, రామిడి తిరుమల్ రెడ్డి, పెంచాల కిషన్ రావు, నాగిశెట్టి రాజయ్య, రొంటాల లక్ష్మారెడ్డి, అంజిరెడ్డి,బుర్ర శ్రీధర్, బొట్ల కిషన్, ఇర్ఫాన్, తాళ్లపల్లి నరేష్, కోండ్ర సురేష్, శంకర్, కనకం అశోక్, మహేందర్,వేగోళం శ్రీనివాస్ గౌడ్ తోపాటు బీఎల్ఏలు, బీఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల విద్యార్థులు ఉన్నతులుగా ఎదగాలి..: ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి..







**మానకొండూర్ జూలై 28(పిసిడబ్ల్యూ న్యూస్):** గురుకుల పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు కష్టపడి చదువుకుని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మంగళవారం మానకొండూర్ మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతీబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థినులకు ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం గురుకుల విద్యకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతి, భోజనం, యూనిఫాంలు, పుస్తకాలు వంటి అన్ని సౌకర్యాలను కల్పిస్తోందన్నారు. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత విద్యను అభ్యసించి తల్లిదండ్రులకు, పాఠశాలకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. గురుకుల విద్యార్థులు విద్యతో పాటు నైతిక విలువలను పెంపొందించుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం గురుకుల పాఠశాలలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని, పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్య, వసతి, భోజనం ఉచితంగా అందిస్తోందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి విద్యార్థి ఉన్నతంగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. గురుకులాల నుండి ఎంతోమంది విద్యార్థులు జాతీయ స్థాయిలో రాణిస్తున్నారని, వారి స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. కూడా అలాగే మంచి పేరు, ప్రఖ్యాతలు తెచ్చుకోవాలని సూచించారు. చదువులో రాణించాలంటే టీచర్లు చెప్పినట్టు విని, క్రమశిక్షణతో శ్రద్ధగా చదవాలని, స్వీయ అధ్యయనం చేయాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఏకరూప దుస్తులు, పుస్తకాలు, నోట్బుక్ లు, బూట్లను జాగ్రత్తగా వాడుకోవాలన్నారు. వైద్యంతోపాటు విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తానని, విద్యార్థులకు అందుబాటులో ఉంటూ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హామీ ఇచ్చారు. అనంతరం విద్యార్థినులతో ముచ్చటించి వారి విద్యాభ్యాసం,సమస్యల గురించి అడిగి తెలుసుకోవడమే కాకుండా బాలికలతో కలిసి ఎమ్మెల్యే భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వయంగా బాలికలకు వడ్డించారు. కార్యక్రమంలో పాఠశాల లవీన, తిమ్మాపూర్ మండల తహసీల్దార్ విజయ్ కుమార్, పార్టీ నియోజకవర్గ సర్ ఇంచార్జీ కొండల్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, పార్టీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తాళ్లపల్లి సంపత్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, స్థానిక సింగిల్ విండో చైర్మన్ నాగిశెట్టి రాజయ్య,పార్టీ నాయకులు రేమిడి శ్రీనివాస్ రెడ్డి, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, పెంచాల కిషన్ రావుతోపాటు వివిధ గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండాలి

### • బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి కరీంనగర్ డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు • బీజేపీ హుజురాబాద్ పట్టణంలో ఘనంగా నిర్వహించిన SIR ప్రవాస్ అభియాన్ కార్యక్రమం



**కరీంనగర్ జిల్లా జూలై 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారతీయ జనతా పార్టీ హుజురాబాద్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రోజున నిర్వహించిన SIR ప్రవాస్ అభియాన్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిజెపి బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి కరీంనగర్ డిప్యూటీ మేయర్ వై సునీల్ రావు పాల్గొని బీజేపీ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హుజురాబాద్ పట్టణంలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా ప్రక్షాళన ప్రక్రియ జరుగుతున్న నేపథ్యంలో దీూూ-2లు, బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్‌చార్జీలు,ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు ప్రతి బూత్ స్థాయిలో సమీక్ష నిర్వహిస్తూ ప్రతి ఓటరును వ్యక్తిగతంగా సంప్రదించాలని సూచించారు. ఓటరు జాబితా ప్రక్షాళనకు చాలా తక్కువ సమయం మాత్రమే ఉన్నందున ప్రతి కార్యకర్త దీనిని ప్రజాసేవా కార్యక్రమంగా భావించి బాధ్యతతో పని చేయాలని పిలుపునిచ్చారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితా విడుదలైన తర్వాత కూడా పేరు లేని అర్హులైన ఓటర్ల వివరాలను ఫారం-6 ద్వారా నమోదు చేయాలని, అందుబాటులో లేని ఓటర్లు ఆన్‌లైన్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని వివరించారు. ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లకు అవగాహన కల్పించాలని, ఎవరూ ఓటు హక్కును కోల్పోకుండా చూడాలని, ఓటరు జాబితా పూర్తిగా పారదర్శకంగా, తప్పులు లేకుండా ఉండేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని సూచించారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో స్వచ్ఛమైన ఓటరు జాబితా అత్యంత కీలకమని పేర్కొన్నారు. అంతేకాకుండా, బూత్ స్థాయిలో సమన్వయంతో పనిచేస్తూ ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా కృషి చేయాలని, పార్టీ శ్రేణులు ప్రజలకు అందుబాటులో ఉండి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని కోరారు. భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ ప్రజాస్వామ్య విలువలను పరిరక్షిస్తూ ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా పనిచేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్ జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు మాజీ పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు 23వ వార్డ్ కౌన్సిలర్ తూర్పాటి లక్ష్మీ దుర్గ సీనియర్ నాయకులు నరాల రాజశేఖర్ తిప్పబత్తిని రాజు మంచికట్ల మురళి యంసాని శశిధర్ కొలిపాక శ్రీనివాస్ కొలిపాక వెంకటేష్ అంకటి వాసు పడారి కొమురయ్య గంట సంపత్ ఓడ్నాల విజయ్ బోరగాల సారయ్య యాల్ల సంజీవరెడ్డి ఎర్ర శ్రీధర్ ఇల్లందుల ప్రణీత్ కొలుగూరి అనిల్ బొడిగె రాధ ఆవుల సదయ్య క్యాస వెంకటేష్ తేలుకుంట్ల శ్రీనివాస్ నల్ల అజయ్ మొలుగూరి రాజు తదితరులు పాల్గొన్నారు.




# ప్రతి ఓటూ విలువైందే.. అర్హులెవరూ నష్టపోకుండా చూడాలి...

### స్వచ్ఛమైన ఓటరు జాబితా తోనే బలమైన ప్రజాస్వామ్యం: బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి





**కరీంనగర్ జిల్లా జూలై 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు కరీంనగర్ నార్త్ జోన్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున ఎస్ ఐ ఆర్‘ ప్రవాస్ అభియాన్‘ (ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ) కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటరు జాబితా సవరణ అత్యంత కీలకమన్నారు. స్వచ్ఛమైన ఓటరు జాబితా ద్వారానే బలమైన ప్రజాస్వామ్యం సాధ్యపడుతుందని తెలిపారు. బూత్ స్థాయిలో సమన్వయంతో పనిచేస్తూ అర్హులైన వారి ఓటు నమోదు అయ్యేలా చూడాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందన్నారు. ఎస్ ఐ ఆర్ పూర్తయ్యేవరకు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించాలన్నారు. భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ ప్రజాస్వామ్య విలువలను గౌరవిస్తూ, ప్రజలకు సేవ చేయడమే పరమావధిగా పనిచేస్తోందని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ ప్రక్రియ వేగవంతంగా జరుగుతున్న తరుణంలో బీఎల్ఏ-2లు, బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్‌చార్జీలు, ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు ప్రతి బూత్ స్థాయిలో సమీక్షలు నిర్వహించి,. ప్రతి ఓటరును వ్యక్తిగతంగా సంప్రదించి అవసరమైన సమాచారం అందించాలని తెలిపారు. ఓటరు జాబితా ప్రక్షాళనకు గడువు చాలా తక్కువగా ఉన్నందున, ప్రతి కార్యకర్త దీనిని కేవలం పార్టీ కార్యక్రమంగా కాకుండా ఒక పవిత్రమైన ప్రజాసేవగా భావించి అంకితభావంతో పని చేయాలని సూచించారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితా విడుదలైన తర్వాత కూడా జాబితాలో పేర్లు లేని అర్హులైన ఓటర్ల వివరాలను తక్షణమే ఫారం-6 ద్వారా నమోదు చేయించాలని, స్వయంగా అందుబాటులో లేని ఓటర్లు ఆన్‌లైన్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకునేలా కార్యకర్తలు తగిన చొరవ తీసుకోవాలన్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి ఓటర్లకు అవగాహన కల్పించడం ద్వారా ఎ ఒక్కరూ తమ ఓటు హక్కును కోల్పోకుండా చూడాలని,ఓటరు జాబితా పూర్తిగా పారదర్శకంగా, ఎటువంటి తప్పులు లేకుండా ఉండేలా ప్రతి కార్యకర్త బాధ్యత తీసుకోవాలన్నారు. మేయర్ కోలగని శ్రీనివాస్ మాట్లాడుతూ ఓటరు జాబితా సవరణపై ప్రజలకు, ఓటర్లకు ఉన్న సందేహాలను నివృత్తి చేయడానికి ఓటరు జాబితా ఫైనల్ డ్రాఫ్ట్ వచ్చేవరకు అర్హులైన ప్రతి ఒక్క ఓటు నమోదు కోసం బిజెపి శ్రేణులు కృషి చేయాలన్నారు. ప్రవాస్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పరివార్ క్షేత్రాలతో విశ్వహిందూ పరిషత్ బాధ్యులు కోమళ్ల రాజేందర్ రెడ్డి, ప్రాంత సేవ ప్రముఖ్‌తోట రాజేందర్, విహెచ్ పి జిల్లా సహా కార్యదర్శి రాగి సత్యనారాయణ నగర కార్యదర్శి లను కలిశారు. ఈ కార్యక్రమంలో మేయర్ కొలగాని శ్రీనివాస్, కార్పొరేటర్లు బండారి వేణు, సోమిడి వేణు కో ఆప్షన్ మెంబెర్ చిగిరి వెంకటమ్మ , సాదినేని మునీందర్ , చిగురు రవీంద్ర , నార్త్ జోన్ అధ్యక్షులు పాదం శివరాజ్ , మీడియా కన్వీనర్ కటకం లోకేష్ , అడిచర్ల రాజు, బోయిని శ్రీనివాస్ , గిన్నె శ్రీనివాస్, జక్కుల నిఖిల్ , వినయ్ తదితరులు పాల్గొన్నారు.

PCW తెలుగు దినపత్రిక

బుధవారం 29 జులై 2026

# కరీంనగర్‌లో ఘనంగా ప్రారంభమైన వన మహోత్సవం

**● 'క్లీన్ అండ్ గ్రీన్ సిటీ' లక్ష్యంగా 3 లక్షల మొక్కల పంపిణీ: మేయర్ కొలగాని శ్రీనివాస్.**





**కరీంనగర్,జూలై28(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ నగరాన్ని పచ్చదనంతో నింపే లక్ష్యంతో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వన మహోత్సవం కార్యక్రమాన్ని మంగళవారం 53వ డివిజన్ సాయినగర్‌లో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సాయినగర్‌లో ఒకే రోజు సుమారు 500 మొక్కలను నాటగా, నగరవ్యాప్తంగా ప్రతి ఇంటికి రెండు చొప్పున పూల లేదా పండ్ల మొక్కలను పంపిణీ చేయాలని నిర్ణయించారు. మొత్తం 3 లక్షల మొక్కలను గృహాలకు పంపిణీ చేయడంతో పాటు, వివిధ డివిజన్లలో మరో లక్ష మొక్కలను నాటే లక్ష్యంతో నగరపాలక సంస్థ కార్యాచరణ రూపొందించింది. ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది వర్షపాతం తగ్గే అవకాశం ఉన్న నేపథ్యంలో పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం వర్షాకాలం మొక్కలు నాటేందుకు అనుకూల సమయమని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కరీంనగర్‌ను 'క్లీన్ అండ్ గ్రీన్ సిటీ'లిగా తీర్చిదిద్దేందుకు నగర ప్రజలందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మొక్కలు నాటి వాటి సంరక్షణలో భాగస్వాములు కావాలని మేయర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొంపెల్లి శ్వేత రమన్, వంగల పవన్ కుమార్, కాలనీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, మహిళలు, స్థానికులు, డివిజన్ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ కోసం ఉద్యమం ఉధృతం

**- కరీంనగర్‌లో జన జాగరణ యాత్రకు విశేష స్పందన**





**కరీంనగర్,జూలై28(పీసీడబ్ల్యూ న్యూస్) :** పాత పెన్షన్ విధానం (ఓపీఎస్) పునరుద్ధరణ కోసం తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయీస్ యూనియన్ (టీఎస్‌సీపీఎస్‌ఈయూ) చేపట్టిన జన జాగరణ యాత్రకు కరీంనగర్‌లో విశేష స్పందన లభించింది. టీఎస్‌సీపీఎస్‌ఈయూ రాష్ట్ర అధ్యక్షురాలు అస్తిత్వ ప్రజ్ఞ నాయకత్వంలో కొనసాగుతున్న యాత్ర కరీంనగర్‌కు చేరుకోగా, జిల్లా అధ్యక్షుడు, యునైటెడ్ టీమ్ రాష్ట్ర అధ్యక్షుడు మహ్మద్ షేక్ నిసార్ అహ్మద్, టీఎస్‌సీపీఎస్‌ఈయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ తదితరులు ఘన స్వాగతం పలికారు. కరీంనగర్ కలెక్టరేట్ ఆవరణలో వివిధ శాఖలకు చెందిన సీపీఎస్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షురాలు అస్తిత్వ ప్రజ్ఞ, యునైటెడ్ టీమ్ రాష్ట్ర అధ్యక్షుడు మహ్మద్ షేక్ నిసార్ అహ్మద్ మాట్లాడుతూ, ఆగస్టు 23న హైదరాబాద్‌లో నిర్వహించనున్న మహాసభను విజయవంతం చేయాలని సీపీఎస్ ఉద్యోగులకు పిలుపునిచ్చారు. అనంతరం సీపీఎస్ ఉద్యోగులు ర్యాలీగా వెళ్లి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంపు కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ క్యాంపు కార్యాలయానికి చేరుకుని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీ మేరకు సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ మరో వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎస్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని పాత పెన్షన్ విధానం పునరుద్ధరణకు తమ మద్దతు ప్రకటించారు.

# 53వ, డివిజన్ సాయినగర్‌లో ఇంటింటికీ మొక్క పంపిణీ కార్యక్రమం ప్రారంభం...

**● హరితహారాన్ని విజయవంతం చేయాలని మేయర్ కొలగాని శ్రీనివాస్ పిలుపు.**



**కరీంనగర్,జూలై28(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హరితహారం కార్యక్రమంలో భాగంగా 53వ డివిజన్ సాయినగర్‌లో "ఇంటింటికీ ఒక చెట్టు" కార్యక్రమాన్ని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, డివిజన్ కార్పొరేటర్ కొంపెల్లి శ్వేత రమన్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సాయినగర్‌కు చెందిన మహిళలు, పెద్దలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. హాజరైన ప్రతి మహిళకు మేయర్, కార్పొరేటర్‌లు మొక్కలను పంపిణీ చేశారు. అనంతరం మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ, నగరంలోని అన్ని డివిజన్లకు ఆదర్శంగా 66వ డివిజన్ నిలవాలని ఆకాంక్షించారు. ప్రతి ఇంట్లో ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించడం ద్వారా పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రజలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయినగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు విశ్వనాధుల శ్రీనివాస్, కోశాధికారి సంకరి రాజు యాదవ్, ప్రచార కార్యదర్శి గూడూరి యాది రెడ్డి, ఈసీ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.



# పారదర్శక ఓటరు జాబితా కోసమే ఎస్ఐఆర్...









**● దేశంలో కాంగ్రెస్, రాహుల్ గాంధీ ఆటలు సాగవు..!? ● బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు**

**కరీంనగర్ జిల్లా జూలై 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** కేంద్ర ఎన్నికల సంఘం దేశవ్యాప్తంగా చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం అత్యంత కీలకమైందని, పారదర్శక ఓటరు జాబితా కోసమే ఎస్ ఐ ఆర్ కొనసాగుతుందని కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు అన్నారు. కొడిమ్యాల మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రోజున ఎస్ ఐ ఆర్ ప్రవాస్ అభియాన్ ప్రోగ్రాం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రవీణ్ రావు మాట్లాడుతూ 'ఎస్ఐఆర్ ప్రవాస్ అభియాన్'లో భాగంగా ప్రతి బూత్‌లోనూ ఓటరు జాబితా ప్రక్షాళన, ప్రక్రియ సజావుగా సాగేలా పార్టీ శ్రేణులు తగిన కృషి చేయాలన్నారు. మరణించినవారు, శాశ్వతంగా వలస వెళ్లినవారు, నకిలీ ఓటర్ల పేర్లను తొలగించి, అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా ప్రవాస్ అభియాన్ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. ప్రతిపక్ష నేతరాహుల్ గాంధీ అశాంతి రాజకీయాలపై కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ ఘాటైన విమర్శలు కాంగ్రెస్ అధినేత , ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ దేశంలో అశాంతిని సృష్టించేందుకు, ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు కుట్రలు పన్నుతున్నారని కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్య ముసుగులో రాహుల్ గాంధీ చేస్తున్న దిగజారుడు రాజకీయాలు, వ్యవస్థలపై చేస్తున్న నిరాధార ఆరోపణలు దేశ ప్రజలు గమనిస్తున్నారని, నరేంద్ర మోదీ ప్రధానిగా ఉన్నంత కాలం ఈ దేశంలో రాహుల్ గాంధీ ఆటలు సాగవని హెచ్చరించారు. ఇటీవల కరీంనగర్ పార్లమెంటు సభ్యులు కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కార్యాలయం వద్ద కాంగ్రెస్ ఆందోళనలు, గొడవ ప్రయత్నాలన్నీ రాజకీయ ఉనికి కోసమేనన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉనికి కోల్పోయి రాజకీయ డ్రామాలతో ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తున్నారని, ప్రజలు ఆ పార్టీని ఎప్పుడో తిరస్కరించారని ఎద్దేవా చేశారు. ప్రశాంతంగా ఉన్న కరీంనగర్‌లో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరిస్తే సహించేది లేదని బోయినపల్లి ప్రవీణ్ రావు ఘాటుగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మండల అధ్యక్షు అధ్యక్షులు బండ నరసింహ రెడ్డి గారు భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు బుచ్చి రాములు. అంకం పద్మ. జి. ప్రశాంత్ గౌడ్. నాంపల్లి రాజేశం. పి. తిరుపతి . భూమేష్. ఎం. రాజ్‌కుమార్. టి. బాబు . జి. అంజిఅనిల్ భారతీయ జనతా పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

# హుజూరాబాద్ నియోజకవర్గ సమస్యలపై జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**- దళిత బందు రెండో విడుత నిధులు విడుదల చెయ్యాలి కోరారు**



**హుజూరాబాద్ జూలై 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఈరోజు హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కరీంనగర్ జిల్లా కలెక్టర్‌ను కలిసి హుజూరాబాద్ నియోజకవర్గానికి సంబంధించిన పలు ప్రజా సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, దళితులు ఆర్థికంగా స్వావలంబన సాధించి సమాజంలో గౌరవంగా జీవించాలనే మహోన్నత లక్ష్యంతో మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు ప్రవేశపెట్టిన గొప్ప సంక్షేమ పథకం దళిత బంధు అని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో వేలాది దళిత కుటుంబాలు ఈ పథకం ద్వారా ఆర్థికంగా నిలదొక్కుకుని స్వయం ఉపాధి అవకాశాలు పొందాయని గుర్తు చేశారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దళిత బంధు రెండో విడతను పూర్తిగా నిలిపివేసి, అర్హులైన వేలాది మంది లబ్ధిదారులను తీవ్ర నిరాశకు గురి చేసిందని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తోందని ఆరోపించారు. వెంటనే దళిత బంధు రెండో విడతను విడుదల చేసి అర్హులైన ప్రతి దళిత కుటుంబానికి ఈ పథకం ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. అలాగే సాగునీటి కోసం ఎదురుచూస్తున్న రైతుల ప్రయోజనాల దృష్ట్యాకాళేశ్వరం ప్రాజెక్టు నుండి నీటిని కన్నెపల్లి పంపుల ద్వారా అన్నారం, సుందిళ్ల ఎల్లంపల్లి, నందిమేడారం, మిడ్ మానేరు ద్వారా తక్షణమే నీటిని విడుదల చేసి పంటలను కాపాడాలని కోరారు. రైతులకు సాగునీటి సమస్యలు తలెత్తకుండా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు కాల్వల ప్రాజెక్టు మరమ్మతులు చేసి రైతులకు నీళ్లు అందించాలి అని కోరారు, ఇసుక క్యారీల రాకపోకల కారణంగా హుజురాబాద్ నియోజకవర్గంలోని ఐదు మండలాలు హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లంతకుంట, కమలాపూర్ మండలలో ప్రధాన రహదారులు పూర్తిగా దెబ్బతిని గుంతలమయంగా మారాయని, దీంతో ప్రజలు, విద్యార్థులు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వెంటనే ఆయా మండలాల రహదారులను మరమ్మతు చేసి ప్రజలకు సురక్షితమైన రవాణా సౌకర్యం కల్పించాలని కలెక్టర్‌ను కోరారు. అలాగే హుజూరాబాద్ నియోజకవర్గంలోని ఇతర అభివృద్ధి, ప్రజా సమస్యలను కూడా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, సంబంధిత శాఖలతో సమన్వయం చేసి త్వరితగతిన పరిష్కార చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని, హుజూరాబాద్ నియోజకవర్గ ప్రజల తరఫున ప్రభుత్వంపై నిరంతరం ఒత్తిడి తీసుకువస్తూ వారి హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటం కొనసాగిస్తానని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పేర్కొన్నారు.

# 'యశోద'లో శ్వాసకోశ వ్యాధులకు నొప్పిలేని చికిత్స

**- ఇంటర్వెన్షనల్ పల్మనాలజీతో కొత్త ఆశలు!**

**- కోతలేని వైద్యంతో ఊపిరితిత్తుల సమస్యలకు శాశ్వత పరిష్కారం**

**- మలక్‌పేట్ యశోదా హాస్పిటల్ ప్రముఖ శ్వాసకోశ నిపుణులు డాక్టర్ ప్రణయ్ సాయి చంద్రగిరి**



**ఖమ్మం, జూలై 28 (పిసిడబ్ల్యూ న్యూస్) :** కాలం మారేకొద్దీ మనిషి ఆరోగ్యంపై పడుతున్న ప్రభావం తక్కువేమీ కాదు. ముఖ్యంగా ఊపిరితిత్తుల వ్యాధులు, తీవ్రమైన శ్వాసకోశ సమస్యలు రోగులను, వారి కుటుంబాలను కోలుకోలేని మానసిక, శారీరక వేదనకు గురిచేస్తుంటాయి. గతంలో ఊపిరితిత్తుల క్యాన్సర్, శ్వాసనాళాల అవరోధం, ఊపిరితిత్తుల్లో నీరు చేరడం వంటి క్లిష్టమైన సమస్యల నిర్ధారణకు, చికిత్సకు పెద్ద పెద్ద శస్త్రచికిత్సలు (సర్జరీలు) చేయాల్సి వచ్చేది, అధిక నొప్పితో పాటు కోలుకోవడానికి నెలల తరబడి సమయం పట్టేది. కానీ, నేడు మలక్ పేట యశోదా ఆసుపత్రి వైద్యులు బాధితుల పాలిట ఆపద్బాంధవులుగా నిలుస్తున్నారు. శరీరాన్ని పెద్దగా కోయకుండా, చిన్న చిన్న గాట్లతోనే అత్యాధునిక 'ఇంటర్వెన్షనల్ పల్మనాలజీ' విధానం ద్వారా క్లిష్టమైన సమస్యలకు సైతం సునాయాసంగా చికిత్స అందిస్తూ రోగుల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతున్నామని మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు, ప్రముఖ శ్వాసకోశ నిపుణులు డాక్టర్ ప్రణయ్ సాయి చంద్రగిరి అన్నారు. ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఈ విప్లవాత్మక చికిత్సా విధానాల గురించి వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రణయ్ సాయి మాట్లాడుతూ.. మలక్ పేట యశోదా ఆసుపత్రిలో నిపుణులైన వైద్య బృందం కేవలం చికిత్స అందించడమే కాకుండా, రోగుల పట్ల అపారమైన ప్రేమ, మానవీయ కోణంలో సేవలు అందిస్తూ అభినందనలు అందుకుంటోందన్నారు. వృద్ధులు, తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతూ సర్జరీ తట్టుకోలేని బాధితులకు ఈ వైద్యం ఒక సంజీవనిలా మారిందన్నారు. ఊపిరితిత్తుల క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే ఎండోబ్రాంకియల్ అల్ట్రాసౌండ్ ఖచ్చితత్వంతో నిర్ధారించి, స్టేజింగ్ చేసే సౌకర్యం ఉందన్నారు. శ్వాసనాళాల్లో ఏర్పడిన కణితులు, అవరోధాలను 'అడ్వాన్స్‌డ్ బ్రాంకోస్కోపీ అండ్ ఎయిర్‌వే స్టెంటింగ్' తొలగించి రోగికి తక్షణమే శ్వాస పీల్చుకునే వెసులుబాటు కల్పించడం జరుగుతుందన్నారు. అదే విధంగా తీవ్రమైన ఎంపిసీమా, ఊపిరితిత్తుల చుట్టూ ద్రవం చేరడం వంటి సమస్యలకు క్రయోథెరపీ అండ్ మెడికల్ థొరాకోస్కోపీ ద్వారా నొప్పిల్లేకుండా చేసే ఆధునిక వైద్యం ఉందన్నారు. సర్జరీ అవసరం తగ్గడం వల్ల హాస్పిటల్లో ఉండాల్సిన రోజులు తగ్గి, సంక్లిష్టతలు లేకుండా రోగులు త్వరగా తమ సాధారణ జీవితానికి చేరుకుంటారన్నారు. "దీర్ఘకాలిక దగ్గు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, రక్తంతో కూడిన దగ్గు వంటి లక్షణాలను అస్సలు నిర్లక్ష్యం చేయవద్దన్నారు. వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తిస్తే అత్యాధునిక ఇంటర్వెన్షనల్ పల్మనాలజీ ద్వారా ప్రాణాంతక సమస్యల నుంచి కూడా సురక్షితంగా బయటపడవచ్చు" అని డాక్టర్ ప్రణయ్ సాయి సూచించారు. మలక్ పేట యశోదా హాస్పిటల్స్ డైరెక్టర్ గోరుకంటి పవన్, యూనిట్ హెడ్ కె. శ్రీనివాసరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదురల ఆధ్వర్యంలో అందుబాటులోకి వచ్చిన ఈ ప్రపంచ స్థాయి సేవలు, వేలాది మంది శ్వాసకోశ బాధితులకు కొండంత ఆశను, సంతృప్తిని అందిస్తున్నాయి. ఈ విలేకరుల సమావేశంలో మలక్పేట యశోద ఆసుపత్రి సిబ్బంది వినయ్ కుమార్, వాసు కిరణ్ రెడ్డి పాల్గొన్నారు.

# ఘనంగా సీతల భవాని ఉత్సవాలు..

**బంజారాల ఆరాధ్య దైవం సీతల భవాని మాతను దర్శించుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**గిరిజనుల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం**

**- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**మానేరు శివారులో సీతల భవాని ఉత్సవాల్లో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ నేతలు**





**కరీంనగర్ జూలై 28(పిసిడబ్ల్యూ న్యూస్):** చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డా. మేడిపల్లి సత్యం కరీంనగర్ మానేరు శివారులోని బంజారాల ఆరాధ్య దైవం అయిన సీతల భవాని మాత వార్షిక ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతల భవాని మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదం తీసుకున్నారు. రాష్ట్రంలోని గిరిజన ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, పంటలు బాగా పండాలని, రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ప్రత్యేకంగా ప్రార్థనలు చేశారు.గిరిజన నాయకులు నూనావత్ అనసూయ భాయ్, కాంగ్రెస్ నేత ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, బంజార నేత కార్పొరేటర్ భాస్కర్ నాయక్, జిల్లా కాంగ్రెస్ ఎస్ టి సెల్ అధ్యక్షులు బానోతు శ్రావన్ నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసయ్య, కాంగ్రెస్ నేత ఇప్ప శ్రీనివాస్ రెడ్డి తో పాటు పలువురు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు మరియు గిరిజన సంఘాల నాయకులతో కలిసి సీతల మాతను దర్శించుకున్న అనంతరం, బంజారీలతో కలిసి నృత్యం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కరీంనగర్ డిసిసి అధ్యక్షులు మేడిపల్లి సత్యం మాట్లాడుతూ "గిరిజనుల ఆరాధ్య దైవమైన సీతల భవాని మాత ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని కోరుకుంటున్నాను. కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజన సంక్షేమానికి పెద్దపీట వేస్తుంది. గిరిజన సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉంది" అని అన్నారు.ఆలయ ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టాలని బంజారీలు ఎమ్మెల్యేలు కోరగా గిరిజన మంత్రితో మాట్లాడి నిధులు మంజూరు చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ యం.పి పి భూక్యా తిరుపతి నాయక్, గిరిజన నాయకులు గూగులోతు రాజు నాయక్, ధారావత్ తిరుపతి నాయక్, గూగులోతు లక్పత్ నాయక్, గూగులోతు రవి, రామ్ చందర్ నాయక్, భాస్కర్ నాయక్, రామ్ దాస్ నాయక్, సదానందం నాయక్, సేవ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సేవే స్ఫూర్తి మానవత్వం ఆదర్శం

**● కాంగ్రెస్ యువ నాయకులు యాసా శ్రీకాంత్**




**కల్లూరు, జులై 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** కల్లూరు టౌన్ మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డులో ఆర్థిక ఇబ్బందులతో జీవనం సాగిస్తున్న ఉలస మణెమ్మకు జీవనోపాధి కల్పించేందుకు కాంగ్రెస్ యువ నాయకుడు యాస శ్రీకాంత్ చొరవతో స్ఫూర్తి ఫౌండేషన్ ముందుకు వచ్చి నాలుగు చక్రాల తోపుడు బండిని అందజేసింది. ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉండటంతో మణెమ్మ పరిస్థితిని కాంగ్రెస్ యువ నాయకుడు శ్రీకాంత్ స్ఫూర్తి ఫౌండేషన్ నిర్వాహకుల దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం వారు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆమెకు ఉపాధి కల్పించే ఉద్దేశంతో నాలుగు చక్రాల తోపుడు బండిని అందజేశారు. అలాగే వ్యాపారం ప్రారంభించేందుకు తగిన ఆర్థిక వనరులు లేకపోవడంతో 15వ వార్డు కౌన్సిలర్ యాసా నాగమణి శ్రీకాంత్ చేతుల మీదుగా మణెమ్మకు కూరగాయలను అందించి ఆమె స్వయం ఉపాధికి తోడ్పాటునందించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ యువ నాయకులు యాసా శ్రీకాంత్ రిబ్బన్ కట్ చేసి వ్యాపారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మణెమ్మ కుటుంబ సభ్యులు, స్థానికులు స్ఫూర్తి ఫౌండేషన్ సేవలను, శ్రీకాంత్ చేసిన కృషిని హృదయపూర్వకంగా అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. అవసరంలో ఉన్నవారిని ఆదుకోవడంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, వార్డు ప్రజలు, స్థానికులు పాల్గొన్నారు. సేవాభావంతో నిరుపేదలకు అండగా నిలుస్తున్న స్ఫూర్తి ఫౌండేషన్, యాస శ్రీకాంత్ వంటి యువ నాయకులు మరెందరికో స్ఫూర్తిగా నిలవాలని పలువురు ఆకాంక్షించారు.

# ఆరోగ్యశ్రీ పేరిట దోపిడీ..?... వైద్యం పేరిట ప్రాణాల బలి!

**- వశిష్ట ఆస్పత్రి నిర్లక్ష్యానికి బలైపోయిన నిండు ప్రాణం..**

**- కంటిపాపలా చూసుకోవాల్సిన వైద్యులే కాలయములైతే ఎలా?**

**- విలేకరుల సమావేశంలో బాధితుల ఆవేదన**




**ఖమ్మం ప్రతినిధి, జూలై 28 (పిసిడబ్ల్యూ న్యూస్) :** రూపాయి ఖర్చు లేకుండా నిరుపేదల ప్రాణాలు కాపాడాల్సిన సంక్షేమ పథకం.. కొందరు కేటాయింపుదారుల వ్యాపార దాహానికి బలైపోతోంది. తెల్లకోటు వెనుక దాగున్న వ్యాపార స్వార్థం ఓ కంటిపాపలాంటి తండ్రి ప్రాణాలను బలిగొంది. ఆరోగ్యశ్రీ కింద ఉచిత వైద్యం అందిస్తామని ఆశచూపి, అక్రమంగా డబ్బులు వసూలు చేయడమే కాకుండా, అత్యవసర వేళ కనీస వైద్యాన్ని అందించక ఓ నిండు ప్రాణాన్ని అనంత వాయువుల్లో కలిపేసిన అమానుష ఘటన ఖమ్మం నగరంలోని 'వశిష్ట మల్టీ స్పెషాలిటీ క్రిటికల్ కేర్ ఆస్పత్రి'లో వెలుగుచూసింది. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బాధిత కుటుంబ సభ్యులు మిరియాల నాగేశ్వరరావు, బుర్రా సైదారావు కన్నీటిపర్యంతమవుతూ తమకు జరిగిన ఘోర కాలాన్ని వివరించారు.

**ఆశగా వెళ్తే.. శోకమే మిగిల్చారు.!**

రూరల్ మండలం తల్లంపాడు గ్రామంలోని నరసింహపురానికి చెందిన మిరియాల కొండలరావు (60) వెన్నెముక సమస్యతో (సి5, సి6 ఎముకల పెరుగుదల) శస్త్రచికిత్స నిమిత్తం మే 30న వశిష్ట ఆస్పత్రిలో చేరారు. జూన్ 3న న్యూరో సర్జన్ డాక్టర్ పి. నాగేంద్ర శస్త్రచికిత్స నిర్వహించి, జూన్ 11న ఆరోగ్యశ్రీ కింద డిశ్చార్జ్ చేశారు. అయితే, అదే రోజు సాయంత్రం కొండలరావు ఆరోగ్యం ఒక్కసారిగా క్షీణించింది. ఊపిరితిత్తుల్లో ద్రవం చేరి రోగి ఊపిరి ఆడక విలవిలలాడుతుంటే.. కాపాడాల్సిన ఆస్పత్రిలో కనీసం అత్యవసర వైద్య సేవలు గానీ, సంబంధిత పల్మనాలజీ నిపుణులు గానీ అందుబాటులో లేకపోవడం గమనార్హం. ప్రాణాలు కాపాడుకోవడానికి రోగి కుమారుడు నాగేశ్వరరావు తండ్రిని వెంటనే మమత ఆస్పత్రికి తరలించారు. అక్కడి వైద్యులు తీవ్రంగా శ్రమించినప్పటికీ, వశిష్ట ఆస్పత్రి చేసిన ఆలస్యం తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. పరిస్థితి విషమించి జూన్ 22న కొండలరావు తుదిశ్వాస విడిచారు.

**ఉచితం పేరిట నయా వంచన..ఫోన్ పేలో వసూళు!**

ఆరోగ్యశ్రీ పథకం ప్రకారం రూపాయి కూడా వసూలు చేయకూడదు. కానీ, వశిష్ట ఆస్పత్రి యాజమాన్యం ఆ నిరుపేద కుటుంబం నుంచి ఫోన్ పే ద్వారా రూ. 20,000 వసూలు చేసి తన దారుణ స్వరూపాన్ని బయటపెట్టుకుంది. దీనిపై ఆరోగ్యశ్రీ అధికారులు వివరణ కోరగా "రోగి డిజిటల్ ద్వారా చెల్లించి, మళ్లీ నగదు రూపంలో తిరిగి తీసేసుకున్నారు" అని ఆస్పత్రి యాజమాన్యం అసంబద్ధమైన, బాధ్యతారాహిత్యమైన సమాధానంతో తప్పించుకునే యత్నం చేయడం వారి దగాకోరుతనానికి నిదర్శనం.

**"ఇది ఎంతమాత్రమూ సహజ మరణం కాదు.. పక్కా వైద్య నిర్లక్ష్యంతో చేసిన హత్యే!"**

బాధితులు కన్నీటిపర్యంతమవుతూ.. 'మాకు న్యాయం కావాలి!'ప్రజల ప్రాణాలను కాపాడాల్సిన ఆస్పత్రులు ఇలా వ్యాపార కేంద్రాలుగా మారి, ఉచిత వైద్యం పేరుతో దండుకుంటూ నిండు ప్రాణాలను బలితీసుకోవడం పట్ల సర్వత్రా నిరసన వ్యక్తమవుతోంది. తన తండ్రిని పొట్టనబెట్టుకున్న వశిష్ట ఆస్పత్రి యాజమాన్యం, సంబంధిత వైద్యులపై జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, ఆరోగ్యశ్రీ అధికారులు, ఖమ్మం రెండో పట్టణ పోలీసులు తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. నిబంధనలకు నీళ్లొదిలి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఇలాంటి ఆస్పత్రుల గుర్తింపును రద్దు చేయాలని, అన్యాయంగా తండ్రిని కోల్పోయిన కుటుంబానికి తగిన న్యాయం, పరిహారం అందించాలని,వైద్యం పేరుతో జరిగే ఈ తరహా దోపిడీకి, నిర్లక్ష్యానికి అధికారులు ఇకనైనా చరమగీతం పాడాలని వారు కోరుతున్నారు.

# వీడిసీ చైర్మన్ రామకృష్ణారెడ్డి.. సన్మానించిన మండలాధికారులు, పంచాయతీ పాలకవర్గం



**తల్లాడ, జులై 28 (పిసిడబ్ల్యూ న్యూస్) :** తల్లాడ మేజర్ గ్రామ పంచాయతీ అభివృద్ధి కమిటీ చైర్మన్ గా నారాయణపురం గ్రామానికి చెందిన రెడ్డెం రామకృష్ణారెడ్డిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయనను తల్లాడ మండల అధికారులు, గ్రామ పంచాయతీ పాలకవర్గం సన్మానించారు. స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు (చిన్నబ్బాయి)తో పాటు ఎంపీడీవో శ్రీధర్ రాజు పలువురు అధికారులు, వార్డు మెంబర్లు శాలువాలతో సన్మానించి సత్కరించారు. అనంతరం రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయితీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని, ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి ఆయన పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి, ఈవో హరికృష్ణ, వార్డు సభ్యులు సరికొండ శ్రీనివాసరాజు, కమాల్, దోనెజ్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# జ్ఞానదానం మహాదానం..

**భావితరాల విజయాలకు జిల్లా గ్రంథాలయం బాటలు**

**జేఈఈఐఐటీ అధ్యయన పుస్తకాల విరాళంతో విద్యార్థుల్లో నూతన ఆశలు.. గ్రంథాలయ చైర్మన్ ఎం.డి ఖాదర్ బాబా చొరవకు ప్రశంసలు**



**ఖమ్మం ప్రతినిధి, జూలై 28 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఒక మంచి పుస్తకం ఒక జీవితాన్ని మార్చగలదు.. ఒక చిన్న సహాయం ఎన్నో కలలకు రెక్కలు తొడగగలదు. అలాంటి స్ఫూర్తిదాయకమైన సేవాభావానికి నిదర్శనంగా, జేఈఈఐఐటీ ప్రవేశ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు ఉపయోగపడే విలువైన అధ్యయన పుస్తకాలను జిల్లా కేంద్ర గ్రంథాలయానికి విరాళంగా అందించి యువ విద్యార్థులకు తుమ్మా గణేష్ సాయి ఆదర్శంగా నిలిచారు. ఈ కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం.డి. ఖాదర్ బాబా చొరవ తీసుకోవడం, గ్రంథాలయాన్ని పోటీ పరీక్షల విజ్ఞాన కేంద్రంగా తీర్చిదిద్దేందుకు చేస్తున్న కృషి విద్యార్థులు, నిరుద్యోగుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతోంది.జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జరిగిన కార్యక్రమంలో ఐఐటీ ఢిల్లీలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (సీఎస్ఈ)లో ప్రవేశం పొందిన తుమ్మా గణేష్ సాయి, తన విజయానికి తోడ్పడిన జేఈఈ మెయిన్స్, జేఈఈ అడ్వాన్స్, ఐఐటీ తదితర ప్రవేశ పరీక్షలకు సంబంధించిన విలువైన అధ్యయన పుస్తకాలను గ్రంథాలయానికి అందజేశారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ తుమ్మా ధరణి కుమార్ తన కుమారుడితో కలిసి ఈ పుస్తకాలను గ్రంథాలయ సంస్థకు అందించడం పలువురి ప్రశంసలను అందుకుంది.ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం.డి. ఖాదర్ బాబా మాట్లాడుతూ, గ్రంథాలయం అనేది కేవలం పుస్తకాల నిలయం మాత్రమే కాదని, లక్షలాది కలలకు దారిచూపే జ్ఞాన మందిరమని అన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు, ఆర్థికంగా వెనుకబడిన యువత, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగులు నాణ్యమైన అధ్యయన సామగ్రిని ఉచితంగా వినియోగించుకునే అవకాశాన్ని కల్పించడం గ్రంథాలయాల ప్రధాన లక్ష్యమని తెలిపారు.జేఈఈ, ఐఐటీ, ఎన్ఐటీ, ఐఐఐటీ వంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో ప్రవేశం సాధించాలనే లక్ష్యంతో చదువుతున్న విద్యార్థులకు ఈ పుస్తకాలు ఎంతో ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు. విజయాన్ని అందుకున్న విద్యార్థులు తమకు ఉపయోగపడిన పుస్తకాలను తిరిగి గ్రంథాలయాలకు అందించడం ద్వారా మరెందరో విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేయవచ్చని, ఇలాంటి సేవాభావం సమాజానికి గొప్ప సందేశమని అన్నారు.తుమ్మా గణేష్ సాయి సేవాభావాన్ని అభినందించిన చైర్మన్, ఆయన ఉన్నత విద్యలో మరిన్ని శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. అలాగే సమాజానికి ఉపయోగపడే విధంగా విలువైన అధ్యయన పుస్తకాలను గ్రంథాలయానికి అందించిన తుమ్మా ధరణి కుమార్ కుటుంబాన్ని ప్రత్యేకంగా అభినందించారు.నేటి పోటీ ప్రపంచంలో ప్రతి విద్యార్థికి నాణ్యమైన పుస్తకాలు అందుబాటులో ఉండటం విజయానికి బలమైన పునాది. అలాంటి అవకాశాన్ని విస్తరించేందుకు జిల్లా కేంద్ర గ్రంథాలయం చేస్తున్న కృషి అభినందనీయమని, జ్ఞానాన్ని పంచుకోవడం ద్వారా మరెందరి జీవితాల్లో విజయ దీపాలు వెలిగించే ఈ తరహా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# మైనారిటీల రాజకీయ సాధికారతే లక్ష్యం.. నూతన రాజకీయ పార్టీ ఏర్పాటుకు కోర్ కమిటీ సమావేశం

**ఖమ్మం, ప్రతినిధి జూలై 28 (పిసీడబ్ల్యూ న్యూస్):** మైనారిటీ ప్రజలకు రాజకీయంగా సముచిత ప్రాతినిధ్యం, రాజ్యాధికారం కల్పించడమే లక్ష్యంగా నూతన రాజకీయ పార్టీ ఏర్పాటుకు తొలి అడుగులు వేగం పుంజుకున్నాయి. ఈ నేపథ్యంలో తెలుగు రాష్ట్రాలకు చెందిన క్రైస్తవ, ముస్లిం కీలక నేతల కోర్ కమిటీ సమావేశాన్ని జూలై 30 (గురువారం) ఉదయం 11 గంటలకు ఖమ్మం పట్టణంలోని జయనగర్ కాలనీ, రోడ్ నంబర్17, జాయ్ చరణ్ నిలయం భవనంలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సమావేశంలో పార్టీ పేరు, విధి విధానాలు, మేనిఫెస్టో రూపకల్పనతో పాటు పార్టీ ఆవిర్భావ సభల నిర్వహణపై విస్తృతంగా చర్చించి కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాల్లోని మైనారిటీ వర్గాలకు చెందిన ప్రముఖులు, సామాజిక, రాజకీయ నాయకులు సమావేశానికి హాజరై తమ అభిప్రాయాలు, సూచనలు తెలియజేయాలని నిర్వాహకులు కోరారు. సమావేశం అనంతరం భోజన వసతి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు 9000 688 955 నంబర్‌ను సంప్రదించాలని, సమావేశ ఏర్పాట్లను మద్దిశెట్టి అజయ్ బాబు (B.A., LL.B.) పర్యవేక్షిస్తున్నట్లు వెల్లడించారు.




# గురుపౌర్ణమి పర్వదినాన కొండగట్టు ఆంజనేయ స్వామి గిరి ప్రదక్షిణ

**- రేపు ఉదయం 5 గంటలకు ప్రారంభం**

**రైతుల సంక్షేమం, సమృద్ధి వర్షాల కోసం కొండగట్టు గిరి ప్రదక్షిణ**

**సకలజనుల సంక్షేమే లక్ష్యంగా కొండగట్టు గిరి ప్రదక్షిణ - ఇది ఏ పార్టీకి సంబంధించినది కాదు**

**కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారం - కొండగట్టు ఆంజనేయ స్వామి గిరి ప్రదక్షిణకు భక్తులకు ఆహ్వానం**

**నరసింహ, శివ రూపాల సమ్మేళనం కొండగట్టు అంజన్న - దేశంలోనే అరుదైన విగ్రహం**



**కరీంనగర్ జూలై 28(పీసీడబ్ల్యూ న్యూస్):** కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారం ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం శ్రీ కొండగట్టు ఆంజనేయ స్వామి గిరి ప్రదక్షిణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, అట్లూరి లక్ష్మణ్ కుమార్ ఇతర ముఖ్య నేతలు పాల్గొంటారని సకల జనుల సంక్షేమం కోసం చేస్తున్న ఈ గిరి ప్రదక్షిణ కార్యక్రమంలో రాజకీయాలకు అతీతంగా భక్తులందరూ పాల్గొనాలని చొప్పదండి ఎమ్మెల్యే కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ మేడిపల్లి సత్యం విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు నేడు నగరంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక క్షేత్రం తో పాటు పచ్చని ప్రకృతి కొండగట్టు యొక్క ప్రత్యేకత ఈ రాష్ట్రంలో ప్రజలు బాగుండాలి వర్షాలు సమృద్ధిగా కురవాలి రైతులందరూ సుభిక్షంగా ఉండాలని రేపు గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న ఈ గిరి ప్రదక్షిణ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గారు, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఇతర ముఖ్య నాయకులు పాల్గొంటారు.ఇది కేవలం ఒక పార్టీ కో ఒక వర్గానికో ఒక మతానికో సంబంధించిన కార్యక్రమం కాదు ముఖ్యంగా ఎల్ నీనో ప్రభావంతో రైతుల ఇబ్బందులు తొలిగిపోవాలని సకలజనుల సంక్షేమం కోసం చేస్తున్న కార్యక్రమం. కొండగట్టు అంజన్న దర్శనానికి తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలతో పాటు మహారాష్ట్ర చత్తీస్గఢ్ రాష్ట్రాలను ఎంతోమంది భక్తులు దర్శనానికి వస్తారు. అటు నరసింహమూర్తి ఇటు శివుని రెండు రూపాల కలయికతో దేశంలో ఎక్కడా లేనివిధంగా కొండగట్టు ఆంజనేయ స్వామి ప్రతిరూపం ఉంటుందిఇప్పటికే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలోని అనేక దేవాలయాలలో అభివృద్ధి కొనసాగుతుంది.దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ రాజరాజేశ్వరాలయం, బాసర, కాళేశ్వరం, ధర్మపురి కొండగట్టు ఆలయాల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా చొరవ తీసుకుంటున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. రేపు ఉదయం 5 గంటలకు ప్రారంభం కానున ఈ గిరి ప్రదక్షిణ కార్యక్రమంలో భాగంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులకు ఒక భరోసా ఇవ్వాలని కొండగట్టు ఆంజనేయస్వామి గిరి ప్రదక్షిణ ప్రాముఖ్యత అందరికీ తెలియాలనీ ప్రజలందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలనే ఒక మంచి ఉద్దేశంతో ఈ ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగిందని దైవంశపరమైన ఈ కార్యక్రమాన్ని రాజకీయాలకు దూరంగా కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమంగా మాత్రమే చూడాలి. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా భక్తులందరూ భాగస్వాములు కావాలని వేడుకుంటున్నాను. నారాయణ పూర్ రిజర్వాయర్ పనులు 90% పూర్తయ్యాయి, కొంతమంది ఆ ప్రాజెక్టు నిర్మాణాన్ని ఆపాలని ప్రయత్నించారు. ప్రాజెక్టు పూర్తి అయితే కాంగ్రెస్ పార్టీకి ఎమ్మెల్యేకు పేరు వస్తుందని కొంతమంది ఉద్దేశపూర్వకంగా అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు,దుశలవారీగా నారాయణపూర్ గ్రామాన్ని ముంపు గ్రామంగా ప్రకటించాలని అసెంబ్లీలో పలుమార్లు విన్నవించడం జరిగింది, ప్రాజెక్టు పూర్తయిన తర్వాత ఎన్ని ఇండ్లు ముంపునకు గురయ్యే అవకాశం ఉంటే అన్ని ఇండ్లకు పరిహారం అందిస్తాం, గత ప్రభుత్వం సెలెక్ట్ చేసిన 40 ఇండ్లకు గత ప్రభుత్వము ఒక్క రూపాయి పరిహారం ఇవ్వలేదు.. మేమే వారికి పరిహారం ఇప్పించాము, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి గారిని తీసుకువచ్చి ఈ ప్రాజెక్టు గురించి నిర్వాసితుల పరిహారం గురించి వివరించాము అని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్, చొప్పదండి సహకార పరపతి చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, నాయకులు, గంగన్న, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కలకు ఢిల్లీలో బలమైన వేదిక

**తెలంగాణ గ్రామీణాభివృద్ధికి కేంద్రం మద్దతు కోరిన రేవంత్**

**ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డితో కలిసి కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కలిసిన ముఖ్యమంత్రి..**

**గృహ నిర్మాణం, ఉపాధి హామీ, రైతు సంక్షేమంపై సమగ్ర వినతులు**



**ఖమ్మం ప్రతినిధి, జూలై 28 (పీసీడబ్ల్యూ న్యూస్) :** గ్రామీణ పేదల జీవితాల్లో వెలుగులు నింపాలనే సంకల్పంతో, ప్రతి నిరుపేద కుటుంబం సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో కీలక అడుగు వేశారు. ఖమ్మం పార్లమెంట్ సభ్యుడు రామసహాయం రఘురాంరెడ్డి, ఇతర ఎంపీలతో కలిసి కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి రాష్ట్ర గ్రామీణాభివృద్ధికి సంబంధించిన పలు అత్యంత కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వ హయాంలో గ్రామీణ గృహ నిర్మాణ రంగం తీవ్ర నిర్లక్ష్యానికి గురైందని ముఖ్యమంత్రి కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఇకపై ఒక్క పేద కుటుంబం కూడా గూడు కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి రాకూడదనే ఉద్దేశంతో 'ప్రధానమంత్రి ఆవాస్ యోజన(గ్రామీణ్ 2.0' కింద తెలంగాణకు 11.56 లక్షల ఇళ్లను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. సొంతింటి కల ప్రతి పేద కుటుంబానికి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని ఉపాధి హామీ పథకంతో అనుసంధానం చేయాలని ముఖ్యమంత్రి కోరారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను ఉపాధి హామీ పరిధిలో చేర్చడం ద్వారా లబ్ధిదారులకు 90 రోజుల ఉపాధి కల్పించి, ఇల్లు నిర్మించుకునే సమయంలో ఆర్థిక భరోసా అందించే అవకాశం ఉంటుందని వివరించారు. ఈ చర్యతో ఒకే సమయంలో ఉపాధి, గృహ నిర్మాణం అనే రెండు కీలక లక్ష్యాలు నెరవేరుతాయని తెలిపారు.ఎల్‌నినో ప్రభావంతో వరుసగా ఎదురవుతున్న ప్రతికూల పరిస్థితులు గ్రామీణ కుటుంబాల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని పేర్కొన్న రేవంత్ రెడ్డి, రైతాంగానికి, కూలీలకు మరింత అండగా నిలిచేలా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పరిధిని విస్తరించాలని కేంద్రాన్ని కోరారు. కూరగాయల పందిళ్లు, పశుగ్రాస ప్లాట్ల అభివృద్ధి, మల్బరీ తోటల ఏర్పాటు, పట్టు పురుగుల పెంపక షెడ్ల నిర్మాణం, భూముల అభివృద్ధి, నీటి సంరక్షణ వంటి శాశ్వత ప్రయోజనం కలిగించే పనులను ఉపాధి హామీ కింద అనుమతించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ప్రకృతి వైపరీత్యాల కారణంగా దెబ్బతిన్న వ్యవసాయ భూముల పునరుద్ధరణ పనులను కూడా ఉపాధి హామీ పరిధిలో చేర్చి రైతులకు ఊరటనివ్వాలని కోరారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి, రైతు కుటుంబాల జీవన ప్రమాణాల మెరుగుదలకు కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.గ్రామీణ సంక్షేమం, పేదల గృహ హక్కు, రైతు సంక్షేమం, ఉపాధి అవకాశాల విస్తరణ వంటి అంశాలను సమగ్రంగా కేంద్రం ముందుంచిన ఈ భేటీ తెలంగాణ అభివృద్ధి దిశగా ఒక కీలక అడుగుగా నిలుస్తుందని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# అక్షరానికి కళాకారుల 'నీరాజనం'!

**● తెలంగాణ ధూమ్‌ధామ్ శబ్దాల నడుమ డాక్టర్ పి. విజయ్ కుమార్ కు కళామతల్లి పుత్రుల ఘన సత్కారం**



**ఖమ్మం ప్రతినిధి, జూలై 28 (పిసిడబ్ల్యూ న్యూస్) :** విద్యను పంచుతూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన మహనీయుడు డాక్టర్ పి. విజయ్ కుమార్. 'తెలంగాణ గవర్నమెంట్ కాలేజిల కళాశాల గెజిటెడ్ టీచర్స్ అసోసియేషన్' ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా ఆయన నియామకమైన వేళ, స్థానిక ఎస్ ఆర్ అండ్ బీజీఎన్ఆర్ కళాశాల ప్రాంగణం మంగళవారం ఒక అపూర్వమైన ఆత్మీయ కలయికకు వేదికైంది. విద్య, కళ ఒకటైన ఆ మధుర ఘడియల్లో ఖమ్మం నేల కన్న ముద్దుబిడ్డలు, ప్రజా కళాకారులు విజయ్ కుమార్ ను మంగళవారం శాలువాల శోభతో, అభినందనల పరిమళాలతో ముంచెత్తారు. కేవలం బాధ్యతను మోయడమే కాదు, గుండెల్లో ఆప్యాయతను నింపుకున్న నాయకుడికి కళాకారులు అందించిన ఈ గౌరవం ఒక జ్ఞాపకమై నిలిచిపోయింది. జానపదానికి ప్రాణము పోసే 'జానపద యుద్ధనౌక' పమ్మి రవి, తన గళంతో ప్రజల గుండెలను తట్టే ప్రజా ఉద్యమ గాయకుడు పాగి వెంకన్న, తెలంగాణ మట్టి వాసనలను ప్రపంచానికి చాటిన తెలంగాణ ధూమ్ ధామ్ గాయకుడు బొమ్మెర ముత్యం, నవ్వులను పండిస్తూ గుండెలను హత్తుకునే సినీనటులు, మిమిక్రీ ఆర్టిస్ట్ భద్ర, ధూమ్ ధామ్ కళాకారుడు గోవింద గురవయ్యలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయ్ కుమార్‌ని ప్రేమగా సన్మానించారు.సమాజానికి వెలుగునిచ్చే అక్షరానికి, పల్లె పదాలకు ప్రాణమిచ్చే కళాకారులకు మధ్య ఉన్న అనుబంధం ఎంత గొప్పదో ఈ సన్మాన కార్యక్రమం చాటిచెప్పింది. బాధ్యతలకు అంకితమయ్యే ఒక సజ్జనుడికి కళామతల్లి బిడ్డలు అందించిన ఈ సత్కారం, ఖమ్మం సాంస్కృతిక, విద్యా రంగాల చరిత్రలో ఒక తీపి గుర్తుగా నిలిచిపోతుంది.

# కేశవపురం డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో దయనీయ పరిస్థితులు

**బురదలోనే జీవనం.. అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్తుల ఆగ్రహం**

**డ్రైనేజీలు పూడికతో నిండిపోవడంతో డెంగ్యూ, మలేరియా భయం**

**రోడ్లు, పారిశుద్ధ్యంపై తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజల విజ్ఞప్తి**







**తల్లాడ, జూలై 28 (పీసీడబ్ల్యూ న్యూస్) :** తల్లాడ మండలం కేశవపురం గ్రామంలోని డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో నివసిస్తున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలనీకి వెళ్లే రహదారులు పూర్తిగా బురదమయంగా మారడంతో ప్రజలు నిత్యం అవస్థలు పడుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ కూడా అధ్వానంగా ఉందని, డ్రైనేజీలు పూడికతో నిండిపోయి మురుగునీరు నిల్వ ఉండడంతో దోమలు విపరీతంగా పెరిగాయని గ్రామస్తులు ఆరోపించారు. దీంతో డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.బ్లీచింగ్, ఫాగింగ్, శానిటేషన్ వంటి కార్యక్రమాలు చేపట్టడంలో గ్రామపంచాయతీ నిర్లక్ష్యం వహిస్తోందని గ్రామ ప్రజలు ఆరోపించారు. గ్రామ సమస్యలను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని వాపోయారు.గ్రామ సర్పంచ్, పంచాయతీ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించాలని, డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో వెంటనే సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలని గ్రామస్తులు కోరారు. అలాగే పారిశుద్ధ్య నిర్వహణను మెరుగుపరచి డ్రైనేజీలను శుభ్రం చేయడం, బ్లీచింగ్, ఫాగింగ్ కార్యక్రమాలను నిర్వహించి ప్రజారోగ్యాన్ని కాపాడాలని విజ్ఞప్తి చేశారు. గ్రామంలోని ఇతర మౌలిక సదుపాయాల సమస్యలపై కూడా అధికారులు ప్రత్యేక దృష్టి సారించి తక్షణ చర్యలు తీసుకోవాలని కేశవపురం గ్రామ ప్రజలు కోరుతున్నారు. ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.

# ఉపసర్పంచ్‌ల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన డా. సుర్కంటి శ్రీధర్ రెడ్డి.**

**జిల్లా అధ్యక్షులు ఉపసర్పంచ్‌ల ఫోరం యాదాద్రి భువనగిరి**

**చౌటుప్పల్ జూలై 28 (పిసిడబ్ల్యూ న్యూస్) :**తెలంగాణ రాష్ట్ర ఉపసర్పంచ్‌ల ఫోరం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు డా. సుర్కంటి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈరోజు జిల్లా ఉపసర్పంచ్‌ల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అందుబాటులో లేకపోవడంతో, డా. సుర్కంటి శ్రీధర్ రెడ్డి ఫోన్ ద్వారా జిల్లా కలెక్టర్‌ను సంప్రదించారు. వినతిపత్రాన్ని జిల్లా రెవెన్యూ అధికారి జయకి అందజేయాలని కలెక్టర్ సూచించారు. అనంతరం జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉపసర్పంచ్‌లు కలిసి జిల్లా రెవెన్యూ అధికారి జయ గారికి వినతిపత్రాన్ని సమర్పించారు.వినతిపత్రాన్ని స్వీకరించిన జిల్లా రెవెన్యూ అధికారి సానుకూలంగా స్పందిస్తూ, ఉపసర్పంచ్‌ల సమస్యలు మరియు డిమాండ్లను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. అలాగే జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో జరిగిన సంభాషణలో, ఉపసర్పంచ్‌ల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తామని కలెక్టర్ తెలిపారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న 17 మండలాల జిల్లా కమిటీ సభ్యులు, మండల ఫోరం అధ్యక్షులు, వివిధ గ్రామాల ఉపసర్పంచ్‌లు పెద్ద సంఖ్యలో పాల్గొని సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా సమావేశానికి హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ జిల్లా అధ్యక్షులు డా. సుర్కంటి శ్రీధర్ రెడ్డి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

